# ప్రజాజ్యోతి

నల్లగొండ-సూర్యాపేట
యాదాద్రి భువనగిరి

బుధవారం | | మే | 2024 పేజీలు: 9


## ఎన్నికల శిక్షణ తరగతులు హాజరు కాని వారిపై కఠిన చర్యలు



సూర్యాపేట కలెక్టరేట్,ఏప్రిల్ 30(ప్రజాజ్యోతి):షోకాజ్ నోటీసులు స్వీకరించిన 38 మంది ఓ పి ఓ లకు విచారణ నిర్వహించిన జిల్లా కలెక్టర్ ఎస్.వెంకట్రావు.మంగళవారం మధ్యాహ్నం కలెక్టరేట్లోని కలెక్టర్ సమావేశ మందిరం నందు ఈ నేల ఆరవ తేదీన నిర్వహించిన శిక్షణ తరగతులకు హజరుకాని 38 మందిని కలెక్టర్ వారి వివరణ స్వీకరించారు.దానిలో కొంతమంది విధులకు హాజరు అవుతామని తెలిపారు.ఎ కారణం లేకుండా రాని వారిపై సివిల్,క్రిమినల్ కేసులు అలాగే అట్టి వారి పేర్లను ఎలక్షన్ కమిషన్ కు పంపబడతాయని సెక్షన్ 28 ప్రకారం వారిపై చర్యలు తీసుకోబడతాయని కలెక్టర్ ఒక ప్రకటనలో తెలిపారు.

# కిరణ్ కుమార్ రెడ్డిని ఎంపీగా గెలిపిస్తే సాగు నీటి కాల్వలను పూర్తి చేస్తాం

### పార్లమెంట్ ఇంచార్జ్ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి



యాదాద్రి(వలిగొండ )ఏప్రిల్ 30(ప్రజాజ్యోతి న్యూస్): వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో భువనగిరి ఎంపీగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఛామల కిరణ్ కుమార్ రెడ్డి ని గెలిపిస్తే నిధులు మంజూరు చేయించి, ఈ ప్రాంత సాగు నీటి కాల్వలను పూర్తి చేస్తామని భువనగిరి పార్లమెంట్ ఇంచార్జ్ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అన్నారు. మంగళవారం ఎన్నికల ప్రచారంలో భాగంగా మండలకేంద్రంలో ఆయన స్థానిక శాసన సభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి, ఎంపీ అభ్యర్థి ఛామల కిరణ్ కుమార్ రెడ్డి లతో కిలిసి రోడ్డు షో నిర్వహించగా కార్యకర్తలు భారీ సంఖ్యలో హాజరై ఘనంగా స్వాగతం పలికి గజ మాలతో సత్కరించారు.ఈ సందర్భముగా ఆయన మాట్లాడుతూ ,జిల్లాలోని వలిగొండ లో ఈ జనాలను చూస్తే కాంగ్రెస్ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి ప్రచార సభగా లేదని, విజయోత్సవ ర్యాలీ లా ఉందని అభివర్ణించారు.మునుగోడు ఎమ్మెల్యే కోమటి రెడ్డి రాజగోపాల్ రెడ్డి.40 ఏళ్ల తరువాత కాంగ్రెస్ పార్టీ భువనగిరి లో గెలిచారన్న ఆయన కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానం కిరణ్ కుమార్ రెడ్డి నీ గెలిపించు కొని రమ్మాన్నారనీ ఆయన అన్నారు. బి ఆర్ ఎస్ పార్టీ నీ బొంద పెడతాం అని ఆయన స్పష్టం చేశారు. కవిత ను జైలుకు పంపించాము అని గుర్తు చేశారు. తెలంగాణ ఇచ్చిన పార్టీ కాంగ్రెస్ పార్టీ అని, పేద ల కోసం పని చేసే పార్టీ, దేశానికి స్వాతంత్ర్యం తీసుకు వచ్చిందని కాంగ్రెస్ పార్టీ అని వివరించారు. కమిషన్ లు తీసుకొని కాళేశ్వ రం నిర్మిస్తే కూలిపోయిందనీ,కాంగ్రెస్ ప్రభుత్వాలు నిర్మించిన శ్రీశైలం, నాగార్జున సాగర్

..మిగతా 2లో



## మే 13 పోలింగ్ రోజున ఓటు హక్కు కలిగిన ప్రతి ఒక్కరూ తమ ఓటు వేయాలి

### జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టరు హనుమంత్ కే. జెండగే ప్రజలకు విజ్ఞప్తి

భువనగిరి,ఏప్రిల్ 30 (ప్రజాజ్యోతి): మంగళవారం నాడు భువనగిరి పార్లమెంట్ ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లపై జిల్లా కలెక్టరు మీడియా ప్రతినిధులతో మాట్లాడారు.మొత్తం 61 మంది మంది అభ్యర్థులు తమ నామినేషన్లు దాఖలు చేయడం జరిగిందని,వీటిలో 10 నామినేషన్లను పరిశీలనలో తిరస్కరించడం జరిగిందని,

12 మంది అభ్యర్థులు తమ నామినేషన్లను ఉపసం హరించుకున్నారని, దీనితో 39 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నారని,వీరి కోసం 3 బ్యాలెట్ యూనిట్లను ఎన్నికల కమీషన్ ఏర్పాటు చేసిందని తెలిపారు. పోటీలో ఉన్న అభ్యర్థులకు ఎన్నికల ప్రవర్తనా నియమావళి,ఎన్నికల వ్యయం నమోదుపై అవగాహన కలిగించడం జరిగిందని తెలిపారు.మొత్తం 7 అసెంబ్లీ సెగ్మెంట్లకు సంబంధించి 2141 పోలింగ్

..మిగతా 2లో

## పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ దే విజయం

ఎమ్మెల్యే మందుల సామేల్

2



## సూర్యాపేట పట్టణంలో నీటి ఎద్దడి రాకుండా పటిష్ఠ చర్యలు

నీటిని పొదుపుగా వాడాలి

పోలింగ్ కేంద్రాల పరిశీలన

జిల్లా కలెక్టర్ ఎస్.వెంకట్రావు

2





# పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ దే విజయం

**ఎమ్మెల్యే మందుల సామేల్**

తుంగతుర్తి ఏప్రిల్ 30 (ప్రజా జ్యోతి): భువనగిరి పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి భారీ ఆదిక్యంతో విజయం సాధిస్తారని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ అన్నారు. నేడు తుంగతుర్తి నియోజకవర్గ కేంద్రంలో భువనగిరి పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా నిర్వహించే కార్యక్రమంలో పార్లమెంట్ ఎన్నికల ఇంచార్జ్ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి హాజరవుతున్న ర్యాలీ తొ పాటు కార్నర్ మీటింగ్ ప్రచారానికి సంబంధించి మంగళవారం మండల కేంద్రంలోని ధనలక్ష్మి ఫంక్షన్ హాల్లో నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. నేడు మండల కేంద్రంలో జరిగే రోడ్ షో ను విజయవంతం చేయాలని కోరారు. మే 13న పార్లమెంట్ ఎన్నికల్లో నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ పార్టీకి లక్ష మెజార్టీతో మెజార్టీ రావాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలన్నారు. నాలుగు నెలల్లోనే నియోజకవర్గంలో రోడ్లు, పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు. కార్యకర్తలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని ఎవరు కూడా అధైర్యపడవద్దని, ఈ ప్రాంత బిడ్డ అయిన చామల కిరణ్ కుమార్ రెడ్డిని ఎంపీగా గెలిపిస్తే కేంద్రం నుంచి అత్యధిక నిధులు తీసుకువచ్చి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తారని తెలిపారు. రోడ్ షోకు మండలంలోని అన్ని గ్రామాల నుంచి మహిళలు, కార్యకర్తలు, నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశంలో నియోజకవర్గ పార్లమెంట్ ఇంఛార్జ్ సామ అభిషేక్ రెడ్డి, టీపీసీసీ రాష్ట్ర సభ్యులు గుడిపాటి నర్సయ్య, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దొంగరి గోవర్ధన్, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఉప్పుల రాంబాబు, జిల్లా నాయకులు తిరుమల ప్రగడ కిషన్ రావు, ఉపాధ్యక్షులు చింతకుంట్ల వెంకన్న, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు తప్పట్ల శంకర్, మహిళా కమిటీ మండల అధ్యక్షురాలు పులి సత్తమ్మ,యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు వీరబోయిన గంగరాజు యాదవ్, నాయకులు ఓరుగంటి సత్యనారాయణ,మడ్డి కృష్ణమూర్తి, కొండరాజు, పెద్దబోయిన అజయ్, కొమ్ము జోహార్, కాసర్ల గణేష్, వివిధ గ్రామాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, నాయకులు పాల్గొన్నారు.

# కిరణ్ కుమార్ రెడ్డిని ఎంపీగా గెలిపిస్తే సాగు నీటి కాల్వలను పూర్తి చేస్తాం

మొదటి పేజీ తరువాయి...

ప్రాజెక్టు లు కూలిపోయాయా అని అన్నారు. గతంలో ఈ ప్రాంతంలోని సాగు నీటి కాల్వలను తమ స్వంత ఖర్చులతో నిర్మాణం పూర్తి చేశామని గుర్తు చేశారు.కే సిఆర్ తన స్వంత కూతురు కవిత జైలుకు వెళితే చూడడానికి కూడా వెళ్ళలేద అని అన్నారు. స్వంత కూతురు మీదనే ప్రేమ లేని కేసిఆర్ కు ప్రజల మీద ప్రేమ ఉందంటే నమ్ముదామా అని అన్నారు.

మునుగోడులో బిఆర్ఎస్ ఖాళీ అయ్యిందనీ, భువనగిరి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి నీ గెలిపించండనీ పిలుపు నిచ్చారు. ప్రమాణం చేసి చెబుతున్నాం. మేము తప్పు చేసే ప్రసక్తే లేదనీ,ఈ ప్రాంత సమస్యలు తెలుసు అని, రైతుల ను కాపాడే బాధ్యత కాంగ్రెస్ ప్రభుత్వం దే అని ప్రజలకు భరోసా ఇచ్చారు. కేంద్ర ప్రభుత్వం నుంచి నిధులు రావాలంటే కిరణ్ కుమార్ రెడ్డి నీ గెలిపించండనీ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.యూత్ కాంగ్రెస్ కార్యకర్తలు సీట్లు ఇచ్చిన ఘనత కాంగ్రెస్ దే నేను యూత్ కాంగ్రెస్ లో పని చేశానని, ఒక మధ్య తరగతి బిడ్డ కు కాంగ్రెస్ పార్టీ ఎంపి సీట్ ఇచ్చిందనీ కష్ట పడి పనిచేసిన వారికి సీట్లు ఇచ్చిన పార్టీ కాంగ్రెస్



దే అని కిరణ్ కుమార్ రెడ్డి అన్నారు.కార్యకర్తలు తనను గెలిపించుకోవాలనీ పిలుపు నిచ్చారు. 40 ఏళ్ల తరువాత భువనగిరి లో అన్న కుంభం అనిల్ కుమార్ రెడ్డి నీ ఎమ్మెల్యే గా గెలిపించుకు న్నారు.పార్లమెంట్ ఎంపి అభ్యర్థిగా తనను గెలిపిస్తే అన్న కుంభం అనిల్ కుమార్ రెడ్డి కి అండగా ఉంటాననీ ఈ ప్రాంత అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు. ఈ ప్రాంత రైతుల చీర కాల కోరిక ధర్మా రెడ్డి కాల్వ, బునాది గాని కాల్వ పూర్తి చేస్తాం అని హామీ ఇచ్చారు. రైతులకు కాంగ్రెస్ పార్ట్ ఎన్నికల్లో ఇచ్చిన హామీలు నెరవేరుస్తామని, రైతులకు రెండు లక్షల రుణ మాఫీ ఇక కాలంలో ఆగస్టు 15 వరకు చేస్తా ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ఇప్పటికే చెప్పారనీ గుర్తు చేశారు. తనను ఒక్కసారి అవకాశం ఇచి ఎంపీ గా గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం కమీషన్ల కోసం కాళేశ్వరం ప్రాజెక్ట్ నిర్మాణానికి లక్షల కోట్లు అప్పు చేశారనీ , స్థానిక కాల్వల నిర్మాణం కోసం 300 కోట్లు లేక పోయారని అన్నారు.

బిజెపి అధికారం లోకి వస్తె రాజ్యాంగం పూర్తిగా మార్చి వేస్తారనీ, ఎంపీగా తనను గెలిపిస్తే ఈ ప్రాంత యువతకు పారిశ్రామిక కారిడార్ తీసుకువచి యువత ను ఆదుకుంటామని ఆయన అన్నారు.ఈ కార్యక్రమం లో స్థానిక శాసన సభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి,ఎంపిపి నూతి రమేష్,జెడ్పిటిసి వాకిటి పద్మా అనంత రెడ్డి, వైస్ ఎంపిపి బాథరాజు ఉమా బాల్ నర్సింహా, కాసుబా శ్రీనివాస్ రావు, చిట్టెడి జనార్దన్ రెడ్డి, గూడూరు శివాశాంత్ రెడ్డి, తుమ్మల యుగంధర్ రెడ్డి, గుట్టం లక్ష్మరెడ్డి,పాశం సతి రెడ్డి, చేగూరి మల్లేశం,గరిసె రవి,బెలిద నాగేశ్వర్,బోళ్ల శ్రీనివాస్, కుందారపు కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.

# సూర్యాపేట పట్టణంలో నీటి ఎద్దడి రాకుండా పటిష్ట చర్యలు

**నీటిని పొదుపుగా వాడాలి.**
**పోలింగ్ కేంద్రాల పరిశీలన.**
**జిల్లా కలెక్టర్ ఎస్.వెంకట్రావు.**



సూర్యాపేట కలెక్టరేట్,ఏప్రిల్ 30 (ప్రజాజ్యోతి): త్రాగునీటికి నిధుల కొరత ఉండదని జిల్లా కలెక్టర్ ఎస్.వెంకట్రావు అన్నారు.మంగళవారం సూర్యాపేట పట్టణంలోని బతుకమ్మ చౌరస్తా వద్ద గల ఫిల్టర్ బెడ్,వాటర్ ట్యాంక్ ను పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పట్టణంలోని అన్ని వార్డులకు త్రాగునీటి కొరత లేకుండా మే మాసంలో నీటిని పొదుపుగా వినియోగించుకునేలా ప్రజలకు వివరించాలని సూచించారు.పట్టణంలోని సుమారు ఒక లక్షా అరవై ఆరువేల మంది జనాభా ఉన్నందున వార్డుల్లో ఎక్కడ కూడా నీటి ఎద్దడి రాకుండా వచ్చే మే మాసంలో స్పెషల్ సమ్మర్ యాక్షన్ ప్లాన్ ప్రకారం నీటి లభ్యత,డిమాండ్ ప్రకారం త్రాగునీటిని ప్రజలకు అందించాలని అలాగే వార్డుల్లో మున్సిపల్ సిబ్బంది నిరంతరం పర్యవేక్షణ చేయాలని,ప్రత్యేక అధికారులు కూడా వారికి కేటాయించిన వార్డుల ప్రకారం పరిశీలన చేసి నివేదికలు అందించాలని సూచించారు.పులిచింతలలో లోలేవల్ కి నీరు చేరడంతో హుజూర్ నగర్ నియోజక వర్గంలో మట్టపల్లి,కృష్టాపురం ప్రాంతాల్లో మే మాసం లో నీటి ఎద్దడి వచ్చే అవకాశాలు ఉన్నందున వ్యవసాయ బావులు,బోరు బావులు నీటిని వినియోగంలోకి తేవాలని 90 అవాసాలలో నీటి సరఫరా పై మిషన్ భగీరథ ఇంజనీర్లతో ఈ సందర్భంగా చర్చించారు.తదుపరి సూర్యాపేట లోని పాత వ్యవసాయ మార్కెట్ వద్ద గల ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం కార్యాలయంలో గల 84,85 పోలింగ్ కేంద్రాలలో ర్యాంపులు,లైటింగ్ అలాగే ఇతర మౌలిక వసతులు పరిశీలించారు.అదేవిదంగా 84 వ కేంద్రం పరిధిలో 889 ఓటరు స్లిప్పులకు గాను 455 ఓటర్ స్లిప్పులు బి.ఎల్.ఓ లు అందచేసారని మిగిలిన ఈ రోజు అందచేయాలని సూచిస్తూ ఫోన్ ద్వారా ఓటర్ స్లిప్పులపై కలెక్టర్ వాకబు చేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ బి. శ్రీనివాస్,మిషన్ భగీరథ ఈ.ఈ అరుణాకర్ రెడ్డి, డి.ఈ రాజేందర్,ఏ. ఈ వరుణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# మే 13 పోలింగ్ రోజున ఓటు హక్కు కలిగిన ప్రతి ఒక్కరూ తమ ఓటు వేయాలి

మొదటి పేజీ తరువాయి...

కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.7 అసెంబ్లీ సెగ్మెంట్లకు కలిపి మొత్తం 18 లక్షల 8 వేల 585 ఓటర్లు ఉన్నారని,వీరిలో 8 లక్షల

98 వేల 416 మంది పురుషులు,9 లక్షల 10 వేల 90 మంది స్త్రీలు, 79 మంది ఇతరులు ఉన్నారని తెలిపారు. ప్రశాంతవాతావరణంలోపారదర్శకమైన ఎన్నికల నిర్వహణకు 7 అసెంబ్లీ సెగ్మెంట్లలో స్టాటిస్టికల్ సర్వే లెన్స్ వీడియో సర్వైలెన్స్,వీడియో వీవింగ్ టీములు సంబంధించి 58 టీములు మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ ఎన్నికల నిబంధనలు ఉల్లంఘున కాకుండా పర్యవేక్షి స్తున్నాయని,మొత్తం 245 సెక్టార్ ఆఫీసర్స్ క్షేత్రస్థాయిలో పరిశీలిస్తు న్నారని,ఒక సెక్టార్ అధికారి 10 నుండి 12 పోలింగ్ కేంద్రాలను పర్యవేక్షిస్తారని తెలిపారు. ఎన్నికల పర్యవేక్షణలో భాగంగా స్వాధీనం చేసుకున్న సీజర్ ఆభరణాలు,నగదును జిల్లా గ్రీవెన్స్ కమిటీ ఆధ్వర్యంలో ఉంచడం జరుగుతుందని,ఎన్నికలకు సంబంధం లేని వాటిని గ్రీవెన్స్ కమిటీ ద్వారా తిరిగి ఇవ్వడం జరుగుతుందని తెలిపారు.7 నియోజక వర్గాలకు కలిపి ఇప్పటి వరకు 9 కోట్ల 43 లక్షల 17 వేల 69 రూపాయల విలువ గల మద్యం, ఆభరణాలు, డ్రగ్స్, డబ్బు పట్టుకోవడం జరిగిందని తెలిపారు.సువిధ ద్వారా అన్లైన్ అనుమతులు పొందాలని,ఆఫ్ లైన్ అనుమతులు అయితే సహాయ రిటర్నింగ్ అధికారి కార్యాలయాలలో సంతకంతో దరఖాస్తులు ఇవ్వాలని,ప్రతిది ఎన్ కోర్ లో నమోదు అవుతుందని తెలిపారు.



"సి"విజిల్ యాప్ అందరూ వినియోగించుకోవాలని, ఎన్నికల ప్రవర్తనా నియమాళి ఉల్లంఘనల పట్ల ఫిర్యాదులు చేయాలని,1950 హెల్ప్ లైన్ కూడా వినియోగించుకోవాలని తెలిపారు.7 అసెంబ్లీ సెగ్మెంట్లకు సంబంధించి అక్కడే డిస్ట్రి బూషన్,రిసెప్షన్ కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు,జూన్

4 న కౌంటింగ్ భువనగిరి పట్టణం లోని అరోరా కాలేజీలో నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.స్వీప్ ప్రచార కార్యక్రమాల ద్వారా ఓటు హక్కు వినియోగంపై కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతున్నదని, మే 13 న అందరూ పోలింగ్ కేంద్రానికి వెళ్లి తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని, ఓటింగ్ శాతాన్ని పెంచాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

డిప్యూటీ పోలీసు కమీషనర్ రాజేశ్ చంద్ర మాట్లాడుతూ పోలింగ్ ఇంకా రెండు వారాలు ఉందని, జిల్లాలోని 816 పోలింగ్ కేంద్రాలలో అన్ని బందోబస్తు చర్యలు తీసుకున్నామని, బందోబస్తు కోసం ఫోర్స్ వచ్చిందని,ఇప్పటి వరకు

6 ఎం.సి.సి. ఉల్లంఘన కేసులు నమోదు చేశామని,ఎన్నికల నిబంధనలు అతిక్రమిం చకుండా ఎం.సి.సి. టీములు పనిచేస్తున్నాయని,3 చెక్ పోస్టులు పనిచేస్తు న్నాయని, కొన్ని చెక్ పోస్టులు టెంపరరీ ర్యాండమ్ ద్వారా తనిఖీలు చేస్తున్నా యని, పోలింగ్ కు 72, 48, 24 గంటల ముందు చేయవలసిన బందోబస్తు ఏర్పాట్లు,ఇవిఎం యంత్రాల భద్రత,కౌంటింగ్ కేంద్రం బందోబస్తు పకడ్బందీగా నిర్వహిస్తామని తెలిపారు. పోలింగ్ కేంద్రాలలో వెబ్కాస్టింగ్ ఏర్పాట్లు,మైక్రో అబ్జర్వర్ల పరిశీలన ఉంటుందని తెలిపారు.21 ఆయుధాల లైసెన్సులకు సంబంధించి ఒక లైసెన్స్ క్యాన్సిల్ చేయడం జరిగిందని,11 ఆయుధాలు బ్యాంక్ గార్డ్స్ వద్ద ఉన్నాయని, మిగతా ఆయుధాలను డిపాజిట్ చేసుకున్నట్లు, ఇప్పటి వరకు 571 మంది బైండోవర్ అయినట్లు తెలిపారు. క్రిటికల్ పోలింగ్ కేంద్రాలకు సంబంధించి బందోబస్తు ఏర్పాట్లలో భాగంగా పోలీసు సిబ్బందితో ఫ్లాగ్ మార్చ్ నిర్వహిస్తు న్నామని,ఎన్నికల నియమాల అతిక్రమణ పట్ల "సి" విజిల్ యాప్,1950 టోల్ ఫ్రీనెంబరు వినియోగిం చుకోవాలని, ప్రజలు ఎక్కువ సంఖ్యలో పోలింగ్ కేంద్రాలకు వచ్చి ఓట్లు వేయాలని,గత ఎన్నికలో మన,జిల్లా పోలింగులో రోల్ మోడల్ గా నిలిచిందని ఈ సందర్భంగా అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అదనపు కలెక్టరు పి.బెన్ షాలోమ్ పాల్గొన్నారు.

# నమో యువ సంకల్ప సభలను విజయవంతం చేయాలి



తుర్కపల్లి మండలం, ఏప్రిల్ 30(ప్రజా జ్యోతి) : నమో యువ సంకల్ప సభలను విజయవంతం చేయాలని బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు పట్నం కపిల్ అన్నారు. మంగళవారం భారతీయ జనతా యువ మోర్చా తుర్కపల్లి మండల కార్యవర్గ సమావేశాన్ని మండల కేంద్రంలోని బిజెపి కార్యాలయంలో బీజేవైఎం మండల అధ్యక్షుడు కానుగంటి భాస్కర్ యాదవ్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఔర్ ఏక్ బార్ నరేంద్ర మోడీ సర్కార్ అంటూ యువత ప్రజల్లోకి వెళ్లాలని అన్నారు .నరేంద్ర మోడీ చేసిన అభివృద్ధి కార్యక్రమాలను కేంద్రం నుంచి వచ్చిన నిధులు గురించి ఇంటింటికి వెళ్లి ప్రజలకు తెలియజేయాలన్నారు. మండలంలో నాలుగు ముఖ్యమైన గ్రామాల్లో యువ సంకల్ప సభలను నిర్వహించాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. అతి త్వరలో భువనగిరి పట్టణంలో భువనగిరి పార్లమెంటులో నమో యువ సంకల్ప సభ ను అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు. నవయువ ఓటర్లను కలుస్తూ దేశంలో జరుగుతున్నటువంటి అభివృద్ధిని వివరిస్తూ మన పార్లమెంటు బిజెపి అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్ ను గెలుపు కోసం కార్యకర్తలు, కంకణ బద్ధులై పని చేయాలని అన్నారు .ఈ కార్యక్రమంలో బీజేవైఎం జిల్లా కార్యదర్శి మేకల పాండు యాదవ్, జిల్లా అధికార ప్రతినిధి మంగు నరసింహారావు, జిల్లా కార్యవర్గ సభ్యులు మాలోతు సురేష్ నాయక్, బిజెపి మండల ప్రధాన కార్యదర్శి జక్కుల వెంకటేశ్ యాదవ్, కార్యదర్శి శ్రీకాంత్ నాయక్, మోహన్ నాయక్, కనకరాజు, బిక్షపతి, యూత్ అధ్యక్షుడు నర్సింలు, శ్రవణ్, తదితరులు పాల్గొన్నారు



## ఘనంగా ధర్మ సమాజ్ పార్టీ మొదటి వార్షికోత్సవం

నాంపల్లి,ఏప్రిల్,30(ప్రజాజ్యోతి):మండల కేంద్రంలో ధర్మ సమాజ్ పార్టీ డిఎస్పీ మొదటి వార్షికోత్సవ కార్యక్రమం మండల కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించినారు. అనంతరం ఎంపీ ఎన్నికలలో గెలుపే లక్ష్యంగా ,ప్రచారం కార్యక్రమాల పలు విషయాలపై చర్చించుకున్నారు. ఈ కార్యక్రమంలో భువనగిరి ఎంపీ అభ్యర్థి కొంగర లింగుస్వామి, జిల్లా కో కన్వీనర్ గిరి మహారాజ్, మండల కన్వీనర్ సుధాకర్ మహారాజ్, సోషల్ మీడియా ఇన్చార్జి సాయి, స్వామీ, కో కన్వీనర్స్ సురేష్ మహారాజ్, చిరంజీవి మహారాజ్, మండల నాయకులు నరేందర్ మహారాజ్ రాజు,రమేష్,శంకర్, గిరి ప్రసాద్,గిరి రావన్, నాయక్, తదితరులు పాల్గొనడం జరిగింది.

## కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షునికి నివాళులు అర్పించిన నాయకులు

తుర్కపల్లి మండలం, ఏప్రిల్ 30(ప్రజా జ్యోతి) : తుర్కపల్లి మండలం మాదాపూర్ గ్రామానికి చెందిన మాజీ కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు గడ్డమీద సత్యనారాయణ 5 వ వర్ధంతి సందర్భంగా నాయకులు ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కొమ్మిరి శెట్టి నరసింహులు, ఆలేరు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ధనావత్ శంకర్ నాయక్, వైస్ ఎంపీపీ మహాదేవుని శ్రీనివాస్, ఎంపీటీసీలు కోమటిరెడ్డి సంతోష భాస్కర్ రెడ్డి, మోహన్ బాబు నాయక్, ఎన్ ఎస్ యు ఐ ఆలేరు నియోజకవర్గ అధ్యక్షుడు గడ్డమీది నిఖిల్ గౌడ్, జిల్లా నాయకులు సుంకరి సెట్టయ్య, పలుగుల శ్రీనివాస్, మహదేవుని బాల్ లింగం, రాజారాం నాయక్, పని గట్ల సుదర్శన్, ఒగ్గు కృష్ణ, సీత రాజు, గంధం నాగరాజు, పనిగట్ల సుభాష్, గడ్డమీది శివ, లింకల దామోదర్, చింత శ్రీనివాస్ ,కుంచాల పోశెట్టి, కోడూరి కొమరయ్య ,వినోద్ నాయక్, తదితరులు పాల్గొన్నారు



## 10వ తరగతి ఫలితాలలో విజ్ఞాన్ విద్యాసంస్థల ప్రభంజనం

భువనగిరి,ఏప్రిల్ 30 (ప్రజాజ్యోతి): 2023 24 విద్యా సంవత్సరపు 10వ తరగతి ఫలితాలలో తమ పాఠశాల విద్యార్థులు 100% ఫలితాలు సాధించారని వారికి పూల బొకేలు అందజేషి శుభాకాంక్షలు తెలిపిన పాఠశాల చైర్మన్ పగిడాల జలంధర్ రెడ్డి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు మా పాఠశాలకు ఎవ్వరు కూడా సాటి రారని మాకు మేమే పోటీ అని తెలిపారు.అదే విధంగా మంచి మార్కులు సాధించిన విద్యార్థులకు ఉపాధ్యా యులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.మార్కులు సాధించిన మా ఆని ముత్యాలు సాత్విక 9.8 హిమ వర్షిని 9.8ఎం ప్రసన్న 9.7ఏదునూరి వైష్ణవి 9.5 మల్లాపురం సిరి 9.5సురుగురు హరిప్రసాద్9.5 కళ్లెం సుశాంత్ 9.3 పేరబోయిన భరత్ 9.3 వంగల తరుణ్ తేజ 9.3చిలువేరు నవ్య 9.3ఏదునూరి వైష్ణవి 9.3వాకిటి అఖిల్ 9.3 కోరిపల్లి హన్సిక 9.2 నిర్మల తరుణ్ 9.2 మార్గోని అస్మిత 9.0 అబ్దుల్ ఖాదిర్ 9.0 అందే దుర్గశ్రీ 9.0సాధించారని తెలిపారు.




## పది ఫలితాలలో 95.1శాతం ఉత్తీర్ణత

నాంపల్లి,ఏప్రిల్ ,30(ప్రజాజ్యోతి): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మంగళవారం ప్రకటించిన పది ఫలితాల్లో నాంపల్లి మండలంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 102 మంది విద్యార్థులకు గాను 94 మంది విద్యార్థులు ఉత్తీర్ణులైనారు. పల్లేటి అఫీయా 9.5 జిపిఎ సాధించింది. 92.15% ఉత్తీర్ణత సాధించారు. పెద్దాపురం ఆదర్శ పాఠశాలలో 98 మంది విద్యార్థులకు గాను 96 మంది ఉత్తీర్ణులైనారు. చింతపల్లి నవ్య 9.5 జిపిఎ సాధించింది. 98% ఉత్తీర్ణత సాధించారు. కస్తూరిబా గాంధీ పాఠశాలలో 27 మంది విద్యార్థులు గాను 25 మంది ఉత్తీర్ణులైనారు. సిహెచ్ దివ్య 9.2 జిపిఎ సాధించింది.92.59 ఉత్తీర్ణత సాధించారు. జిల్లా పరిషత్ ముష్టిపల్లి పాఠశాలలో 100% ఉత్తీర్ణత సాధించారు. కృష్ణాజిల్లా పరిషత్ పాఠశాలలో 32 మంది విద్యార్థులు గాను 30 మంది విద్యార్థులు ఉత్తీర్ణులైనారు. 94% ఉత్తీర్ణత సాధించారు. స్థానిక గాంధీజీ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో 22 మంది విద్యార్థులు గాను 22 మంది వంద శాతం ఉత్తీర్ణత సాధించారు. మండల వ్యాప్తంగా పది ఫలితాలలో 95.1% సాధించినట్లు మండల విద్యాధికారి గురువారావు ఒక ప్రకటనలో ప్రకటన తెలిపారు.

## పదవ తరగతి పరిక్ష ఫలితాలలో సిటీ టాలెంట్ స్కూల్ విజయకేతనం

సూర్యాపేట జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 30 (ప్రజాజ్యోతి): మంగళవారం నాడు ప్రకటించిన పదవ తరగతి పరీక్షలలో సిటి టాలెంట్ స్కూల్ విద్యార్థులు మొత్తం 137 మంది పరిక్షలకు హాజరవగా 28 మంది విద్యార్థులు 10/10 %ట్రూా% సాధించారని స్కూల్ కరస్పాండెంట్ ప్రకాష్ రెడ్డి తెలిపారు.9.8. 16 మంది సాధించారని,9 కంటె ఎక్కువగా 102 మంది విద్యార్థులు సాధించారని ఆయన తెలిపారు.తమ పాఠశాలలో ప్రతి ఒక్క విద్యార్థి మీద ప్రత్యేక శ్రద్ద వహించి ఉత్తమ ఫలితాలు సాధించే విధంగా ఉపాధ్యాయులు శిక్షణ అందించారని అన్నారు.సూర్యాపేట శ్రీరామ్ నగర్ నందు న్యూ విజన్ స్కూల్ మరియు నూతన కలెక్టర్ కార్యాలయం వెళ్లే దారిలో సిటి ఎలైట్ స్కూల్ ప్రారంభిస్తున్నట్లు చెప్పారు.గతంలో మాదిరిగానే తల్లిదండ్రులు తమ స్కూల్ ను ఆదరించాలని అన్నారు. ఉత్తమఫలితాలు సాధించిన విద్యార్థులకు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులకు అభినందనలు తెలిపారు.



# మాదిగల మద్దతు కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి రఘువీర్ రెడ్డి కే..

**రఘువీర్ రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపిస్తాం..**
**తెలంగాణ ఎంఆర్పిఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చింతాబాబు మాదిగ.**



కోదాడ టౌన్ ఏప్రిల్ 30 ( ప్రజా జ్యోతి): నల్గొండ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి కుందూరు. రఘువీర్ రెడ్డి కే మాదిగల సంపూర్ణ మద్దతు ఉంటుందని తెలంగాణ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చింతబాబు మాదిగ అన్నారు. మంగళవారం కోదాడ పట్టణంలో పట్టణ అధ్యక్షులు ఏర్పుల. చిన్ని మాదిగ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు.తెలంగాణ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు మేడి. పాపయ్య ఆదేశాల మేరకు జరగనున్న పార్లమెంట్ ఎన్నికల్లో మాదిగలం అంతా ఐక్యంగా ఉండి రఘువీర్ రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపిస్తామని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాదిగలకు సముచిత స్థానం కల్పిస్తామని ఎమ్మెల్సీ, రాజ్యసభ, నామినేటెడ్ పోస్టుల్లో సముచిత స్థానం కల్పిస్తామని హామీ ఇచ్చినట్లు వారు పేర్కొన్నారు. గత బి. ఆర్. ఎస్ పార్టీ ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు ఇతర పథకాలకు మళ్లించి దళిత బందు పేరిట మాదిగలను మోసం చేసింది అన్నారు. కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం మతోన్మాద పార్టీ అని కులాలు, మతాల మధ్య చిచ్చు పెడుతున్న బిజెపి పార్టీని గ్రామస్థాయి నుండి తరిమికొట్టాలన్నారు.రాష్ట్రంలో ఉన్న 17 ఎంపీ స్థానాల్లోమాదిగల అందరూ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు ఓట్లు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ సమావేశంలో సూర్యాపేట జిల్లా అధ్యక్షులు పల్లేటి. లక్ష్మణ్ మాదిగ,రాష్ట్ర ఉపాధ్యక్షులు కునుకు. జానయ్య మాదిగ, రాష్ట్ర కార్యదర్శి బాణాల. అబ్రహం జిల్లా కార్యదర్శి బొల్లె పోగు. స్వామి, కోదాడ మండల అధ్యక్షులు నారకట్ల. ప్రసాద్, అనంతగిరి మండల అధ్యక్షులు కొత్తపల్లి. శ్రీనివాస్, మోతే మండల అధ్య



## సృజన విద్యార్థుల విజయ ప్రభంజనం

సూర్యాపేట జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 30(ప్రజాజ్యోతి):పదవ తరగతి పరిక్ష ఫలితాలలో స్రజన పాఠశాల విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనపరిచారు.తొమ్మిది మంది విద్యార్థులు 10/10 జిపిఎ సాధించారని పాఠశాల యాజమాన్యం శ్రీనివాస రావు,రవికుమార్ లు తెలిపారు.10/10 సాధించిన విద్యార్థులు సాత్విక,అశ్విత్ రెడ్డి,వెంకటాదిత్య,రోహిత్ సాయి,విశాల్, లక్ష్య, శ్రీజ, యశ్విత,శ్రీహర్ష లు వున్నారు.ఐదుగురు విద్యార్థులు మానస, గణేష్,సాదియ,నిఖిల్,ముతహారాలు 9.8 సాధించారని తెలిపారు.పది మంది విద్యార్థులు 9.7 సాధించగా,పరిక్షకు హాజరైన 66 మంది విద్యార్థులు 100% ఉత్తీర్ణత సాధించారు. 43 మంది విద్యార్థులు 9 జిపిఎకు పైగా సాధించారని పాఠశాల యాజమాన్యం తెలిపింది.ఇంతటి అద్భుతమైన ఫలితాలను సాధించిన విద్యార్థులు,వారి తల్లిదండ్రులు,అధ్యాపకులకు పాఠి యాజమాన్యం శ్రీనివాస రావు,రవికుమార్ లు అభినందనలు తెలిపారు.

## పది ఫలితాల్లో సిద్ధార్థ హైస్కూల్ విద్యార్థుల ప్రతి



సూర్యాపేట జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 30 (ప్రజాజ్యోతి): మంగళవారం వెలువడిన పదవ తరగతి వార్షిక పరీక్ష ఫలితాల్లో తమ పాఠశాలకు చెందిన ఇద్దరు విద్యార్థులు 10కి 10 జీపీఏ సాధించినట్లు జిల్లా కేంద్రంలోని సిద్ధార్థ హైస్కూల్ కరస్పాండెంట్ మర్రు హనుమంతరావు తెలిపారు.ఈ సందర్భంగా ఉత్తమ ప్రతిభను కనబరిచిన విద్యార్థులను అభినందించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ ఆఫీయా,శ్రీనిత్య 10కి 10 జీపీఏ సాధించినట్లు తెలిపారు.మొత్తం 33 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా విద్యార్థులందరూ ఉత్తీర్ణులై 100శాతం ఉత్తీర్ణతను సాధించినట్లు చెప్పారు.14 మంది విద్యార్థులు 9కి పైగా జిపిఏ సాధించినట్లు చెప్పారు.ఉత్తమ ఫలితాలు సాధనకు కృషి చేసిన ఉపాధ్యాయులను అభినందించారు.తమకు సహకరిస్తున్న విద్యార్థుల తల్లిదండ్రులకు ధన్యవాదాలు తెలిపారు.

## మరోసారి మానవత్వం చాటుకున్న కోమటిరెడ్డి వెంకట్రెడ్డి

నార్కట్ పల్లి ఏప్రిల్ 30( ప్రజా జ్యోతి) నల్గొండ జిల్లా నార్కట్పల్లి మండలం ఎల్లారెడ్డిగూడెం గ్రామంలో నిరుపేద మైనార్టీ కుటుంబానికి చెందిన ఎండి జానీ మియా ప్రమాదవశాత్తు తను ఓసిపిఎల్ కంపెనీలో విధులు ముగించుకొని ఇంటికి బయలుదేరుతున్న సమయాన దురదృష్టవశాత్తు విజయవాడ వైపు వస్తున్న కారు ఢీకొనడంతో మృతి చెందగా ఆ విషయాన్ని తెలుసుకున్న రాష్ట్ర మంత్రివర్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి బాధిత కుటుంబ సభ్యులకు, ఎల్లారెడ్డిగూడెం భూపాల్ రెడ్డి కార్యకర్తలతో కలిసి 50 వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో నార్కట్పల్లి మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు చిక్కుల శివ, వార్డు మెంబర్లు ఇల్లెందుల కిట్టు, గ్రామ శాఖ అధ్యక్షులు రేగట్టే సతీష్, వెంకట్ రెడ్డి, శ్రీను, చందు, సిసింద్రీ, బోయపల్లి మహేష్, తదితరులు పాల్గొన్నారు.



# సర్వ మత ప్రార్థనలతో ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఇంటింటా ప్రచార కార్యక్రమం





భువనగిరి,ఏప్రిల్ 30 ప్రజాజ్యోతి: భువనగిరి పట్టణంలో శాసన సభ్యులు,కుంభం అనిల్ కుమార్ రెడ్డి,భువనగిరి పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి గెలుపు కొరకై 23వ వార్డు కౌన్సిలర్,పడిగెల రేణుక ప్రదీప్ ఆధ్వర్యంలో ఇందిరా నగర్, పోచమ్మ వాడ,కాముని కాంతలో,23,22,21,8 వార్డులలో ప్రచారం లో భాగంగా పచ్చల కట్ట సోమేశ్వర ఆలయంలో,ఖాజీ మొహల్లా జమల్ ఉల్ బహర్ దర్గాలో, క్రిస్టియన్ గ్రాస్ పాల్ చర్చిలో సర్వమత ప్రార్థనలు నిర్వహించడం జరిగింది ఇట్టి సందర్భంగా ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి శ్రీ చామల కిరణ్ కుమార్ రెడ్డి గారిని అత్యధిక మెజార్టీతో గెలిపించు కుంటామని,కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా పాలనను చూసి ప్రజలు మద్దతుగా నిలుస్తున్నారని అన్నారు.గత బిఆర్ఎస్ ప్రభుత్వ అవినీతి, లిక్కర్ స్కాం టెలిఫోన్ ట్రాపింగ్ ప్రాజెక్టులపై దోపిడీ అనేక స్కాములు చేసి ప్రజా ఆదరణ కోల్పోయారని అన్నారు,బీజేపీ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉన్నారని గత పది సంవత్సరాల బిజెపి ప్రభుత్వ హయాంలో గ్యాస్ ధరలు పెట్రోల్ ధరలు నిత్య వసర వంట సరుకులు ధరలు,పెరిగిపోయి పేద మధ్యతరగతి కుటుంబాలు జీవించలేని దుస్థితికి తీసుకొచ్చిన ఘనత నరేంద్ర మోడీ ప్రభుత్వానికి దక్కుతుందని అలాగే రైతుల పట్ల అనేక నల్ల చట్టాలు తీసుకొచ్చి పేద ప్రజల జీవితాలతో చెలగాటంఆడాడని అన్నారు,ఈ ప్రాంతంలో ప్రజల ఆదరణ,ప్రజలు మద్దతుగా కాంగ్రెస్ పార్టీకి అండగా ఉంటున్నారని ప్రతిపక్ష పార్టీలు ఎవరు ఎన్ని ఏమి చేసినా ఎన్ని మాయ మాటలు చెప్పినా ప్రజలు నమ్మే స్థితిలో లేరని కాంగ్రెస్ పార్టీ గెలుపు ఖాయమన్నారు.భువనగిరి అసెంబ్లీ నియోజకవర్గం నుండి అత్యధిక మెజారిటీ సాధిస్తామని ధీమా వ్యక్తం చేసారు.ఈకార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు పోత్నక్ ప్రమోద్ కుమార్ బర్రె జహంగీర్ తంగళ్ళపల్లి రవికుమార్ పట్టణ అధ్యక్షులు కూర వెంకటేష్ కుక్కదువ్వు సోమయ్య కౌన్సిలర్లు, కైరంకొండ కొండం వెంకటేష్ వడిచెర్ల లక్ష్మీ కృష్ణ యాదవ్ జిట్టా వేణుగోపాల్ రెడ్డి ఈరపాక,నరసింహ వెంకట్ నాయక్,యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు,అవేస్ చిస్తీ మజర్ పిట్టల బాలరాజ్ కొల్లూరు రాజు ఆదినారాయణ,రవి వర్ధన్ కాల్య స్వాతి,తదితరులు పాల్గొన్నారు.

## సర్వేల్ గురుకుల, జెడ్ పి పాఠశాలలలో 100 శాతం ఉత్తీర్ణత

**10 జిపిఏ సాధించిన 17 మంది సర్వేల్ గురుకుల విద్యార్థులు**




సంస్థాన్ నారాయణపురం, ఏప్రిల్ 30, (ప్రజాజ్యోతి) : యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండలం సర్వేల్ గ్రామంలోని గురుకుల పాఠశాల, ప్రిన్సిపాల్ జడ్పీహెచ్ఎస్ ఉన్నత పాఠశాలల విద్యార్థులు 100 శాతం ఉత్తీర్ణత సాధించి రాష్ట్రస్థాయిలో రికార్డు సృష్టించారు. సర్వేల్ గురుకుల విద్యార్థులలో ఏకంగా 17 మంది 10 జీపీఏ సాధించి రాష్ట్రస్థాయిలో ప్రభంజనం సృష్టించారు. పాఠశాలలోని 109 మంది విద్యార్థులకు గాను 17 మంది 10 జీపీఏ, 22 మంది 9.8 జిపిఏ సాధించారు. 16 మంది 9.7, మరో 16 మంది 9.5 జిపిఏ సాధించారు. అలాగే సర్వేల్ గ్రామంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో ఉన్న 22 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించడంతోపాటు ఇద్దరు విద్యార్థులు 9.8 జిపిఎ సాధించి రికార్డు సృష్టించారు. సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలోని జెడ్పిహెచ్ఎస్ పాఠశాలలో 60 మంది విద్యార్థులకు గాను 59 మంది ఉత్తీర్ణతను సాధించారు. అందులో ఒకరు 9.8, మరొకరు 9.5 జిపిఏలు సాధించారు. సంస్థాన్ నారాయణపురం మండల వ్యాప్తంగా ఆరు జిల్లా పరిషత్ పాఠశాలలు, సర్వేల్లో ఒక గురుకుల పాఠశాల, మండల కేంద్రంలో కస్తూర్బా గురుకులం, మోడల్స్ స్కూల్ గురుకుల పాఠశాలలు ఉండగా రెండు ప్రైవేటు పాఠశాలలు ఉన్నాయి. మోడల్ గురుకుల పాఠశాలలో 81 మంది విద్యార్థులకు గాను 68 మంది ఉత్తీర్ణులయ్యారు. అందులో ఇద్దరు విద్యార్థులు 9.8 జీపీఎ, మరొకరు 9.7 జిపిఎ సాధించారు. జనగాం ఉన్నత పాఠశాలలో 22 మంది విద్యార్థులకు గాను 21 మంది ఉత్తీర్ణులయ్యారు. కృపాక జెడ్పిహెచ్ఎస్ లో 34 మంది విద్యార్థులలో 32 మంది ఉత్తీర్ణతరం సాధించారు. అందులో ఒకరు 9.7, మరొకరు 9.2 జిపిఎస్ సాధించారు. గుజ్జ ఉన్నత పాఠశాలలో 20 మంది విద్యార్థులలో 17 మంది ఉత్తీర్ణత సాధించారు. అందులో ఒకరు 9.2, ఒకరు 8.8, ఒకరు 8.7 జిపిఏ సాధించారు. మండల కేంద్రంలోని బాలికల ఉన్నత పాఠశాలలో 25 మంది విద్యార్థులకు గాను 19 మంది ఉత్తీర్ణులయ్యారు. అందులో ఒకరు 9 జిపిఎ సాధించారు. కస్తూర్బా గురుకులంలో 22 మందికి గాను 20 మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు. అలాగే గుడిమల్కాపురంలోని సెయింట్ జేవియర్ ప్రైవేట్ పాఠశాలలో 8 మంది విద్యార్థులకు గాను ఏడు మంది ఉత్తీర్ణులయ్యారు. అందులో చిలువేరు తేజశ్రీ 9.5 సాధించగా మరో ఇద్దరు విద్యార్థులు 9.2 జిపిఎ సాధించారు. జనగాం లోని శాంతినికేతన్ ప్రైవేట్ పాఠశాలలో 36 మంది విద్యార్థులకు గాను 31 మంది విద్యార్థులు అయ్యారు. పదవ తరగతిలో ఉత్తీర్ణులైనందుకు ఆయా పాఠశాలల ప్రిన్సిపాల్ లు, హెడ్మాస్టర్లు విద్యార్థులను అభినందించారు.

## పది ఫలితాల్లో కోదాడ మండలం 95.24 శాతం ఉత్తీర్ణత

**651 మంది విద్యార్థులకు 620 మంది విద్యార్థులు ఉత్తీర్ణత**

**గుడిబండ హైస్కూల్ నుండి ఇద్దరు బాలికల కు 10/10 జిపిఏ**







కోదాడ టౌన్ ఏప్రిల్ 30 ( ప్రజా జ్యోతి): పదవ తరగతి పబ్లిక్ పరీక్షల్లో కోదాడ మండలం 95.24 శాతం ఉత్తీర్ణత తో జిల్లాలో అగ్రస్థానంలో నిలిచిందని కోదాడ ఎంఈఓ సలీం షరీఫ్ ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలో 15 జిల్లా పరిషత్ , ఒకటి ఎయిడెడ్, ఒకటి ఆశ్రమ, ఒకటి మైనార్టీ గురుకుల పాఠశాలలు ఉండగా మొత్తం 651 మంది విద్యార్థులు పరీక్షకు హాజరుకాగా 620 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారన్నారు. వీరిలో బాలికలు 369 మంది బాలికలు 251 మంది ఉత్తీర్ణత సాధించినందుకు తెలిపారు. మండలంలో గుడిబండ హై స్కూల్ చెందిన ఇద్దరు విద్యార్థినిలు జి సమత కే కల్పన పదికి పది జిపిఏ సాధించి మండలంలో అగ్రస్థానంలో నిలిచినట్లు తెలిపారు.మండలంలో 5 పాఠశాలల్లో నూరు శాతం ఫలితాలు కోదాడ మండలంలో బాలాజీ నగర్ తొగర్రాయి, గుడిబండ, బాలికల ఆశ్రమ పాఠశాల, బాలికల మైనార్టీ గురుకుల పాఠశాల నూటికి నూరు శాతం ఫలితాలు సాధించినయని తెలిపారు.

# మేడే వేడుకలను జయప్రదం చేయండి

**సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మట్టిపల్లి సైదులు**



మోతె ఏప్రిల్ 30 ( ప్రజా జ్యోతి ): ప్రపంచ కార్మిక దినోత్సవం మేడే వేడుకలను కార్మికులు వాడవాడలా ఘనంగా నిర్వహించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మట్టిపల్లి సైదులు అన్నారు. మంగళవారం రావి పహాడ్ గ్రామంలో నిర్వహించిన గ్రామ శాఖ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ....1886 లో అమెరికాలోని చికాగో నగరంలో 18 గంటల పని విధానానికి వ్యతిరేకంగా 8 గంటల పని విధానం కావాలని కార్మికులు సమ్మె చేస్తే యాజమాన్యం, పోలీసులు జరిపిన దాడిలో తమ రక్తాన్ని చిందించి పోరాడి కార్మికులు తమ హక్కులను సాధించు కున్నరన్నారు. అప్పటినుండి నేటి వరకు ప్రపంచ వ్యాప్తంగా ఉన్న కార్మికులు మే ఒకటవ తేదీన మేడే ఉత్సవాలను జరుపుకుంటున్నారని అన్నారు. దేశంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి కార్మిక వర్గంపై అనేక భారాలు మోపుతూ కార్మిక వ్యతిరేక చట్టాలను తీసుకొస్తుందని అన్నారు. కార్మికులకు పని గంటలు పెంచి సంగం పెట్టుకునే హక్కును కాల రాస్తుందని అన్నారు. విపరీతంగా ధరలు పెంచి పేదలపై అనేక భారాలు మోపిందని విమర్శించారు. రైతు వ్యతిరేక మూడు నల్ల చట్టాలను తీసుకువచ్చి రైతుల మనుగడకి నష్టం కలిగించే చర్యలకు బిజెపి ప్రభుత్వం పాల్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. అనేకపోరాటాల ద్వారా సాధించుకున్న ఉపాధి హామీ చట్టాన్ని రోజురోజుకు బిజెపి ప్రభుత్వం నిర్వీర్యం చేస్తుందని విమర్శించారు.రానున్న పార్లమెంటు ఎన్నికల్లో కార్మిక,ప్రజా రైతు వ్యతిరేక విధానాలను అనుసరిస్తున్న బిజెపిని ఓడించాలని పిలుపునిచ్చారు. ఈ ఎన్నికల్లో లౌకిక,ప్రజాస్వామ్యక పార్టీలను గెలిపించాలని పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్రంలోని 16 ఎంపీ స్థానాల్లో కాంగ్రెస్ పార్టీకిమద్దతు ఇస్తున్నామన్నారు. ఈసారి పార్లమెంట్ ఎన్నికల్లో లౌకిక, ప్రజాస్వామిక శక్తులను గెలిపించాలని కోరారు భువనగిరి పార్లమెంటు స్థానంలో మాత్రంసిపిఎం పార్టీ స్నేహపూర్వక పోటీ చేస్తుందన్నారు. ఈ సమావేశంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు సోమ గాని మల్లయ్య, డివైఎఫ్ఐ మండల అధ్యక్షులు వెలుగు మధు చేగువేరా, సిఐటియు మండల నాయకులు బాపనపల్లి నాగయ్య, డివైఎఫ్ఐ నాయకులు పొడపంగి ఈదయ్య, నాయకులు అలకుంట్ల నరసింహ, సిపిఎం గ్రామ కార్యదర్శి ఎర్ర బోయిన మల్సూర్, సిపిఎం సీనియర్ నాయకులు ములకలపల్లిమాల్సూర్ తదితరులు పాల్గొన్నారు.

# పది ఫలితాలలో స్టేట్ ర్యాంకులు సాధించిన గాంధీజీ విద్యార్థులకు అభినందనలు

**విజయ సంకేతంతో గాంధీజీ విద్యా సంస్థలు**



నాంపల్లి,ఏప్రిల్,(ప్రజా జ్యోతి):మార్చి 2024 పదవ తరగతి ఫలితాలలో నాంపల్లి మండల కేంద్రంలోని గాంధీజీ ఇంగ్లీష్ మీడియం స్కూల్ కు చెందిన విద్యార్థి నేతల్ల మనోజ్ 10/10 జిపిఏ తో స్టేట్ మొదటి ర్యాంకును, అబ్బనబోయిన అక్షిత 9.8/10 గ్రేడ్ పాయింట్లతో స్టేట్ రెండవ ర్యాంకును, నారెడ్డి భరత్ రెడ్డి, బోనగిరి మణికంఠ ఇద్దరు విద్యార్థులు 9.7 గ్రేడ్ పాయింట్లతో పాటు 100% ఉత్తీర్ణత సాధించారని గాంధీజీ విద్యాసంస్థల చైర్మన్, ట్రస్మా జిల్లా అధ్యక్షులు డాక్టర్ కోడి శ్రీనివాసులు తెలిపారు. స్టేట్ ర్యాంకులు సాధించిన విద్యార్థులను పాఠశాలలో జరిగిన అభినందన కార్యక్రమంలో శాలువాలు కప్పి, మెమొంటోలను అందించి అభినందించారు. ఈ సందర్భంగా డాక్టర్ కోడి శ్రీనివాసులు మాట్లాడుతూ నాంపల్లి మండలంలో గాంధీజీ స్కూల్ విద్యార్థికి మాత్రమే 10 గ్రేడ్ పాయింట్లతో స్టేట్ ఫస్ట్ ర్యాంకును, 9.8 గ్రేడ్ పాయింట్లతో స్టేట్ రెండవ ర్యాంకును సాధించడం ఆనందంగా ఉందని, ఉత్తమ ఫలితాలు సాధించిన నలుగురు విద్యార్థులు గ్రామీణ ప్రాంతంలో వ్యవసాయాధారిత కుటుంబాలకు చెందినవారని, ఈ విద్యార్థులు భవిష్యత్తులో మంచి చదువులు చదివి, ఉన్నత లక్ష్యాల వైపు పయనించాలని ఆశించారు. నాంపల్లి పరిసర గ్రామ విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని లక్ష్యంతోనే గాంధీజీ విద్యాసంస్థలకు నాంపల్లిలో స్థాపించామని తెలిపారు.ఈ కార్యక్రమంలో గాంధీజీ విద్యా సంస్థల డైరెక్టర్స్ సరికొండ వెంకన్న, కర్నాటి నాగరాజు, ప్రిన్సిపాల్ బంధనాథం సురేష్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

# రఘువీర్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలి

**తెలంగాణ రాష్ట్ర వికలాంగుల కార్పొరేషన్ చైర్మన్ ముత్తినేని వీరయ్య..**



కోదాడ టౌన్ ఏప్రిల్ 30 (ప్రజా జ్యోతి): నల్గొండ పార్లమెంటు కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి కుందూరి రఘువీరా రెడ్డి నీ అత్యధిక మెజార్టీతో గెలిపించాలి అని తెలంగాణ రాష్ట్ర వికలాంగుల కార్పొరేషన్ చైర్మన్ ముత్తినేని వీరయ్య అన్నారు. మంగళవారం పట్టణంలోని పెరిక భవన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. విజయ సంకల్ప యాత్రలో భాగంగా పట్టణానికి విచ్చేసినట్లు తెలిపారు.కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టింది అని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఉచిత విద్యుత్ ఇచ్చింది. వంద రోజుల్లోనే కాంగ్రెస్ ప్రభుత్వం ఇన్ని చేస్తే ఇంకా మిగిలిన రోజుల్లో ఇంకా ఎన్ని చేస్తుందోనని అన్నారు. 10 సంవత్సరాలు ఏం చేసినావ్ అని టిఆర్ఎస్ ప్రభుత్వాన్ని ఘాటుగా విమర్శించారు. లక్షల కోట్ల అప్పులు తప్ప ఏమీ లేవని అన్నారు. వికలాంగులు, రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారు అని అన్నారు. ఏమీ చేయని నువ్వు 10 సంవత్సరాలు పాలించి నీ కూతురు లిక్కర్ కేసులో అరెస్ట్ అయింది అని, రేపు మా పోనీ కొడుకు ఫోన్ ట్యాపింగ్ కేసులో, డ్రగ్స్ కేసు లో అరెస్టు అవుతాడని గాటుగా కేసీఆర్ ను విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం సాగిస్తున్నది ప్రజా పాలన అని అన్నారు. బిజెపికి అమ్ముడు పోయావని కెసిఆర్ ని ఘాటుగా విమర్శించారు. బిఆర్ఎస్ అంటే బిజెపి...అని బిజెపి అంటే బీఆర్ఎస్ అని రెండు ఒకటే అన్నారు. బిజెపి వాళ్లు అభివృద్ధి పేరుతో కాకుండా మతం ప్రాతిపదికన ఓట్లు అడుగుతున్నారని అన్నారు. బిజెపి ప్రభుత్వం ప్రజలని మోసం చేస్తుంది అని అన్నారు. పార్లమెంట్ ఎన్నికలలో రఘువీరారెడ్డి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు. ముందుగా మొదటిసారిగా పట్టణానికి తెలంగాణ రాష్ట్ర వికలాంగుల కార్▯





# రాహుల్ గాంధీని ప్రధాన మంత్రిని చెయ్యడమే ముఖ్య లక్ష్యంగా పని చేస్తాం

**గోదా రాహుల్ గౌడ్**
**కాంగ్రెస్ పార్టీ నాయకులు**

భువనగిరి,ఏప్రిల్ 30 (ప్రజాజ్యోతి): స్థానిక భువనగిరి జిల్లా కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ యాదాద్రి జిల్లా నాయకులు మాజీ ఓబీసీ జిల్లా అధ్యక్షులు గోదా రాహుల్ గౌడ్ ఆధ్వర్యంలో, సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,ఏఐసిసి ఆదేశాల మేరకు చేరికల కమిటీ చైర్మన్ జగ్గారెడ్డి సమక్షంలో బి ఆర్ ఎస్ ను వీడి మళ్లీ సొంతగూటికి చేరుకో వడం జరిగిందని,ఇక్కడ రాబోయే ప్రజాక్షేత్రంలో కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం కృషి చేస్తూ రాహుల్,గాంధీ ని ప్రధానమంత్రి చేయడమే ముఖ్య లక్ష్యంగా పని చేస్తామని,భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి ని గెలిపించే వరకు విశ్రమించబోమని అన్నారు. ఈ కార్యక్రమం నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# ఎస్ ఎస్ సి ఫలితాలలో లక్ష్యా విద్యార్థుల ప్రభంజనం



హాలియా,ఏప్రిల్30 (ప్రజా జ్యోతి) : పదవ తరగతి పరీక్షా ఫలితాలలో హాలియా మున్సిపాలిటీకి చెందిన లక్ష్యా ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు. మంగళవారం ప్రకటించిన ఫలితాలలో ఐదుగురు విద్యార్థులు 10/10 జిపిఏ పాయింట్లను సాధించినట్లు పాఠశాల యాజమాన్యం తెలిపారు. ఇందులో చాపల సహస్ర10/10 గుంటుక వినూత్న రెడ్డి 10/10 ఆర్.రితిక10/10 టి.సహస్రసిద్ధి 10/19ఆర్. రామ్ చరణ్ 10/10 జిపిఏ పాయింట్లు సాధించినట్లు పేర్కొన్నారు.పాఠశాలలో క్రమశిక్షణతో కూడిన విద్యను. అందించడంతో విద్యార్థులు మెరుగైన ఫలితాలు సాధించినట్లు పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను చైర్మన్ తుమ్మలపల్లి చంద్రశేఖర్ రెడ్డి,డైరెక్టర్లు,నర్సనేని సతీష్,ఎన్ విజయభాస్కర్ రెడ్డి,ప్రిన్సిపల్ ఏ. శ్రీనివాస్ ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు విద్యార్థులను అభినందించారు.

# పదవ తరగతి ఫలితాల్లో జెడ్.పి.హెచ్.ఎస్ సిరిపురం ప్రభంజనం

**మండలంలో ద్వితీయ స్థానం**



నడిగూడెం ,ఏప్రిల్ 30 ,ప్రజా జ్యోతి: మంగళవారం ప్రకటించిన పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో జెడ్.పి. హెచ్.ఎస్ సిరిపురం విద్యార్థులు 100% ఫలితాలు సాధించినట్లు పాఠ శాల ప్రధాన ఉపాధ్యాయులు వై.శౌరి తెలిపారు. పాఠశాల కు చెందిన ఎ.సమిత శ్రీ 9.7గ్రేడ్ సాధించినట్లు తెలిపారు. 100% ఉత్తీర్ణత సాధించిన విద్యార్థుల ఉపాధ్యాయుల కృషి ఫలితంగా నూరు శాతం ఫలితాలు వచ్చాయన్నారు.పాఠశాల ప్రధానోపాధ్యాయులు వై.శౌరి ఉపాధ్యాయులను అభినందించారు.

# బీజేపీ పార్టీలో భారీ చేరికల వెల్లువ

నడిగూడెం, ఏప్రిల్ 30, ప్రజా జ్యోతి: వల్లాపురం మరియు సిరిపురం గ్రామానికి చెందిన వివిధ పార్టీ నాయకులు 20 మంది వట్టికుటీ పాపయ్య ఆధ్వర్యంలో బీజేపీ పార్టీ లో జాయిన్ కావడం జరిగింది. ఈ కార్యక్రమం లో భాగముగా కోదాడ అసెంబ్లీ కన్వీనర్ కనగాలా నారాయణ గారు, కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వెలువోలు చిట్టయ్య గారు, కోదాడ మండల పార్టీ అధ్యక్షుడు దేవర శెట్టి సత్యనారాయణ అనంతగిరి మండల పార్టీ అధ్యక్షుడు వేలేటి వెంకటేశ్వరా రెడ్డి వారిని సోదరా భావం తో కండువా కప్పి బీజేపీ పార్టీ లోకి ఆహ్వానించడం జరిగింది. ఈ సందర్భంగా అసెంబ్లీ కన్వీనర్ కనగాల నారాయణ మాట్లాడుతూ దేశంలో గత పది సంవత్సరాలుగా అవిధరిత పాలన కొనసాగుతున్నదని కరోనా సమయంలో దేశంలోని ప్రజలనే కాకుండా



ప్రపంచ దేశాలలోని మానవులను కూడా కాపాడే విధంగా కరోనాటేకాలను పంపిణీ చేసి ప్రజలను కాపాడినటువంటి మరియు నాటినుండి ఇప్పటికీ ఇప్పటినుండి ఇంకా ఐదు సంవత్సరాల వరకు ప్రతి ఒక్కరికి ఐదు కిలోల ఉచిత రేషన్ బియ్యం అందిస్తున్నటువంటి వ్యక్తి ప్రధాన నరేంద్ర మోడీ గారిని మరొకసారి గెలిపించుకోవాల్సిన అవసరం ఉందని దానికి అనుగుణంగా ప్రజలను ఆకట్టుకునే విధంగా ఇంటింటికి వెళ్లి కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రచారం చేసి మోడీ గారి కమలం పువ్వు గుర్తుకు ఓటేసే విధంగా పనిచేయాలని కార్యకర్తలను కోరినారు. ఈ కార్యక్రమంలో ఆదూరి సైదిరెడ్డి, గురవయ్య, వీరబాబు, నాగమణి, బాలకృష్ణ, వీరేంద్ర వర్మా తదితరులు పాల్గొన్నారు....

## అక్రమ సంబంధానికి అడ్డుగా ఉన్నాడని....భర్త ను అంతమొందించిన భార్య, ప్రియుడు



మిర్యాలగూడ, ఏప్రిల్ 30, ( ప్రజా జ్యోతి ): తమ అక్రమ సంబంధానికి అడ్డుగా ఉన్నాడని, ప్రియుడితో కలిసి భర్తను హతమార్చిన భార్య ఉదంతం మంగళవారం మిర్యాలగూడ నియోజకవర్గ పరిధిలోని దామరచర్ల మండలం బొల్లిగుట్ట తండా గ్రామంలో జరిగింది. వాడపల్లి ఎస్సై ఇరుగు రవికుమార్ తెలిపిన వివరాల ప్రకారం. మృతుడు లావూరి నాకా (50) కు మొదటి భార్య చనిపోవడం తో లావూరి పుల్లి ని రెండవ వివాహం చేసుకున్నాడు.అదే గ్రామానికి చెందిన లావూరి రమేష్ తో గత కొంతకాలంగా పుల్లి వివాహేతర సంబంధం కొనసాగిస్తుందని, తమ అక్రమ సంబంధానికి అడ్డుగాఉన్న భర్త నాకా అడ్డు తొలగించాలంటూ ప్రియున్ని కోరింది. కాగా సోమవారం అర్ధరాత్రి సుమారు 11 గంటల సమయంలో భార్య, ప్రియుడు ఇరువురు కలిసి నాకా గొంతుకు వైర్ తో బిగించి హత్యాచేశారు. అనారోగ్యంతో చనిపోయినట్లు నమ్మించే ప్రయత్నం చేసినప్పటికి, గొంతు చుట్టు కమిలిపోయి ఉండటంతో హత్య చేసినట్లుగా గుర్తించిన మొదటి భార్య కుమారుడు లావూరి నెహ్రూ పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై ఇరుగు రవికుమార్ తెలిపారు.

## పదవ తరగతి ఫలితాల్లో శ్రీ సాయి పబ్లిక్ స్కూల్ ప్రభంజనం



నడిగూడెం, ఏప్రిల్ 30, ప్రజా జ్యోతి: మంగళవారం ప్రకటించిన పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో శ్రీ సాయి పబ్లిక్ స్కూల్ విద్యార్థులు 100% ఫలితాలు సాధించినట్లు పాఠశాల ప్రిన్సిపాల్ బుస్సా సులోచన తెలిపారు. పాఠశాల కు చెందిన ఎ. సాత్విక 8.7 గ్రేడ్ సాధించినట్లు తెలిపారు. 100% ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులను ఉపాధ్యాయులను, పాఠశాల కరస్పాండెంట్ బుస్సా మహేష్ ప్రిన్సిపల్ సులోచనలు అభినందించారు.

## మండలంలో ఉత్తమ ఫలితాలు సాధించిన ఆరు జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాలలు



అనంతగిరి ఏప్రిల్ 30( ప్రజా జ్యోతి): ఏప్రిల్ 30న ప్రకటించిన పదవ తరగతి పరీక్షా ఫలితాలలో మండలంలో ఉన్న ఎనిమిది పాఠశాలలో ఆరు పాఠశాలల విద్యార్థులు 100% ఫలితాలు సాధించినట్లు ఎంఈఓ సలీం షరీఫ్ తెలిపారు. మండలంలోని బీసీ వెల్ఫేర్, అమీనాబాద్, అనంతగిరి,గొండ్రియాల ,వాయిల సింగారం జడ్. పి. హెచ్.ఎస్ పాఠశాల విద్యార్థులు ఉత్తమ ఫలితాలను సాధించినట్లు,పాలవరం 88%,శాంతినగర్ 93.1% ఉత్తీర్ణతను సాధించినట్లు తెలిపారు. మండల వ్యాప్తంగా 97.4% ఉత్తీర్ణత సాధించడంతో పాఠశాలల విద్యార్థులకు, ప్రధానోపాధ్యాయులకు ఉపాధ్యాయులకు ఎంఈఓ అభినందనలు తెలిపారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాల పనితీరు చాలా బాగా ఉందని
# తమ సంతోషాన్ని వెలిబుచ్చిన రైతులు

సూర్యాపేట రూరల్ ఏప్రిల్ 30(ప్రజాజ్యోతి) : సూర్యాపేట మండలంలోని ఎర్కారం గ్రామంలో గల పిఎసిఎస్ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఎస్ వెంకట్రావు పరిశీలించారు. ఎర్కారం పిఎసిఎస్ లో ఇప్పటివరకు 1, 91, 426 బస్తాల ధాన్యాన్ని కొనుగోలు చేసినట్టు పిఎసిఎస్ ఇంచార్జి వెంకటరెడ్డి కలెక్టర్ కి తెలిపారు. ధాన్యం కొనుగోలు కేంద్రానికి ధాన్యాన్ని తీసుకువచ్చిన రైతు ఆవు దొడ్డి వీరయ్య 120 బస్తాల ధాన్యాన్ని తీసుకొని రాగా ఇంత తొందరగా ధాన్యం కొనుగోలు, ఎగుమతి, దిగుమతులు గతంలో ఎప్పుడు కాలేదని ఆయన తెలిపాడు. అలాగే అదే గ్రామానికి చెందిన ఎం రోశయ్య 275 బస్తాల ధాన్యాన్ని తీసుకురావడం జరిగిందని చాలా తొందరగా ధాన్యాన్ని కొనుగోలు చేశారని, ఈసారి కొనుగోలు కేంద్రాల విషయం లో కలెక్టర్ మంచి ఏర్పాట్లు చేసారని, పెద్దపెద్ద లారీలను పంపి త్వరగా ఎగుమతులు అయ్యేలాగా చూశారని తెలిపారు. మొదళ్ళ గంగయ్య 155 బస్తాల ధాన్యాన్ని తీసుకొనిరాగ కోనుగోలు వేంటనె జరిగిందని తెలిపాడు. మిల్లుల వద్ద కూడా ధాన్యాన్ని దిగుమతి



త్వరగా జరుగుతుందని సంతోషాన్ని వ్యక్తం చేశారు. ధాన్యం కొనుగోలు కేంద్రంలో ఏర్పాటు చేసిన వసతులు, ఎగుమతి, దిగుమతుల గురించి మేనేజర్ వెంకటరెడ్డిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఇప్పటివరకు జిల్లాలో ఇప్పటివరకు 12,755 రైతుల నుండి 1,47,820 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేయడం జరిగిందని రైతుల ఖాతాలో 159 కోట్ల రూపాయలను జమ చేయడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట ఆర్డీవో సురేష్ రెడ్డి, పిఎసిఎస్ మేనేజర్ వెంకటరెడ్డి, అధికారులు, సిబ్బంది రైతులు పాల్గొన్నారు.



## పదో తరగతి ఫలితాల్లో జయ విద్యార్థుల ప్రభంజనం

**10కి 10 జీపీఏ సాధించిన 73 మంది విద్యార్థులు**

సూర్యాపేట జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 30(ప్రజాజ్యోతి):మంగళవారం వెలువడిన పదో తరగతి పరీక్ష ఫలితాల్లో తమ పాఠశాలకు చెందిన విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచినట్లు జిల్లా కేంద్రంలోని జయ పాఠశాల కరస్పాండెంట్ జయ వేణుగోపాల్ తెలిపారు.జిల్లా కేంద్రంలోని ఆ పాఠశాలలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో 10 కి 10 సీజీపీఏ సాధించిన విద్యార్థులను ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొత్తం 386 విద్యార్థుల్లో 73 మంది విద్యార్థులు 10కి 10 జీపీఏ సాధించినట్లు తెలిపారు.64 మంది విద్యార్థులు 9.8 జీపీఏ,57 మంది విద్యార్థులు 9.7 జీపీఏ,46 మంది విద్యార్థులు 9.5 జీపీఏను సాధించారని అన్నారు.మొత్తం 333 మంది విద్యార్థులు 9 లేదా అంతకంటే ఎక్కువ సీజీపీఏ సాధించారని వెల్లడించారు.పరీక్షకు హాజరైన మొత్తం 386 మంది విద్యార్థులు ఉత్తీర్ణులై 100శాతం ఉత్తీర్ణతను సాధించినట్లు చెప్పారు.ఉత్తమ ప్రతిభను కనబరచిన విద్యార్థులను,ఈ ఫలితాల సాధనకు కృషి చేసిన ఉపాధ్యాయులను అభినందించారు.తమకు సహకరిస్తున్న విద్యార్థుల తల్లిదండ్రులకు ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు బింగి జ్యోతి,జెల్లా పద్మ,ఉపాధ్యాయులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రైతులు పంట పొలాల్లో నిప్పు వేయకుండా
# జాగ్రత్త వహించాలి

**యస్ ఐ లక్ష్మి నర్సయ్య**

పాలక వీడు, ఏప్రిల్ 30( ప్రజా జ్యోతి): వేసవి కాలంలో దొంగతనాలు జరిగే అవకాశం ఉన్నందున తగు జాగ్రత్తలు పాటించాలి. రైతులు ముందస్తుగానే వ్యవసాయ మోటార్లను స్టాటరు సంబంధించిన సామాగ్రితో పాటు, పంట పొలాల్లో వద్ద గల విలువైన వస్తువులను భద్రపరుచుకోవాలి . అలాగే రైతులు తమ పంట పొలాల్లో ఉన్న విద్యుత్తు ట్రాన్స్ ఫార్మర్ నుండి విద్యుత్ సరఫరా కాకుండా నిలిపివేయండి. విద్యుత్ వైర్లు వేలాడిన గాని, కింద పడిన వైర్లను తొలగించండి. రైతుల తమ పంట పొలాల కోయ్య కాళ్లకు నిప్పు పెడుతున్నారని దానివల్ల మంటలు వ్యాపించి చుట్టుపక్కల ఉన్న గడ్డివాములకు తగలబడుతున్నందున అలాంటి ప్రమాదాలు జరగకుండా చూసుకోవాలి. పాలక వీడు యస్ ఐ లక్ష్మి నర్సయ్య మండల ప్రజలకు పత్రికా ముఖంగా తెలిపారు.



# మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిని,ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతిని విమర్శిస్తే ఖబర్దార్ జగదీష్ రెడ్డి

**కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు. కొప్పుల జైపాల్ రెడ్డి**



మునగాల ఏప్రిల్ 30 (ప్రజాజ్యోతి): విద్యుత్ శాఖ మాజీ మంత్రి జగదీష్ రెడ్డి ఒళ్ళు దగ్గర పెట్టు కుని జాగ్రత్తగా మాట్లాడాలని మునగాల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొప్పుల జైపాల్ రెడ్డి అన్నారు. మంగళవారం, ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఎన్నికల ప్రచారాల్లో భాగంగా నడిగూడెం,మండల కేంద్రంలో , జరిగిన టిఆర్ఎస్ సభలో మాజీ మంత్రి జగదీష్ రెడ్డి రాష్ట్ర మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి పైన తప్పుడు ఆరోపణలు చేసి ప్రజల తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేశారని నీతి నిజాయితీగా గత 30 సంవత్సరాల నుండి అవినీతి మచ్చ లేకుండా అధికారం ఉన్నా లేక లేకున్నా ఓడిపోయిన ప్రజల కోసం నియోజకవర్గాల అభివృద్ధి కోసం నిధులు తీసుకువచ్చి సీసీ రోడ్లు, డ్రైనేజీ కాలువలు, ఆర్ అండ్ బి రోడ్లు, లిఫ్ట్ ఇరిగేషన్లు, విద్యా, వైద్యం, మౌలిక సదుపాయాలు తాగునీరు సాగునీరు కోసం వేల కోట్ల రూపాయలు నిధులు తీసుకువచ్చి నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో అభివృద్ధి కోసం పాటుపడుతున్న వ్యక్తులను విమర్శిస్తే టిఆర్ఎస్ నాయకులకు జగదీష్ రెడ్డికి ప్రజలు దగ్గర గుణపాఠం చెబుతారన్నారు, గడి చిన 10 సంవత్సరాలు ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా తెలంగాణ రాష్ట్రాన్ని అప్పులో పాలు చేసి ఉద్యోగాలు లేక ఉపాధి లేక నిరుద్యోగ యువ కులు ఆత్మహత్య చేసుకుంటే కనీసం ఓదార్పుని వ్యక్తి కోదాడ నియోజకవర్గానికి మునగాల మండలానికి, మండలానికి ఒక్క రూపాయి కూడా నిధులు తీసుకురాని నాయకులు ఈరోజు అభివృద్ధి, చేసే నాయకుల పైన విమర్శలు చేయడం సిగ్గుచేటు అన్నారు స్కూటీ మీద తిరిగిన జగదీశ్వర్ రెడ్డికి ఈరోజు వందల ఎకరాలు వేల కోట్ల రూపాయలు ఎక్కడి నుంచి వచ్చాయో సమాధానం చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు గెలిచిన వందరోజుల్లోపే మండలానికి మూడు కోట్ల రూపాయలు మంజూరు చేసి సీసీ రోడ్లు డ్రైనేజీ కాలువలు తాగునీరు సమస్యలు పరిష్కారానికి కృషి చేసి మండలాన్ని అభివృద్ధి పథంలో నడుపుతున్న మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి ఉత్తమ్ పద్మావతి లను విమర్శిస్తే ఖబర్దార్ జగదీశ్వర్ రెడ్డి టిఆర్ఎస్ నాయకులను తరిమికొడతామని ఆయన హెచ్చరించారు.

## వేసవిలో మూగ జీవాల దాహార్తి తీర్చడం కోసం రైతు కృషి

మునగాల ఏప్రిల్ 30 (ప్రజా జ్యోతి): వేసవిలో గ్రామాల్లో నీటి ఏద్దడి తేలేత్తుతున్న నేపథ్యంలో పశు వుల దాహర్తి తీర్చుడం కోసం ముకుందాపురం గ్రామానికి చెందిన ముస్కుల సైదిరెడ్డి కృషి చేస్తున్నాడు. తన వ్యవసాయ భూమిలో ఉన్న బోరు నుంచి కొద్దిదురంలో ఉన్న ఎన్ ఎస్పీ కెనాల్ లోకి పైపులు వేసి రోజులు రెండు గంటల పాటు నీటిని వదులుతున్నాడు. పశువులు వచ్చి వాటిలో సేద తీర్చుకొని, తాగి వెళ్తున్నట్లు తెలిపారు. అన్ని గ్రామాల్లో రైతులు అవకాశం ఉన్న చోట పశువుల కోసం నీటిని కృషి చేయాలన్నారు.



## మహ్మద్ బురాన్ మృతి బాధాకరం



**బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు,మాజీ శాసన సభ్యులు రవీంద్ర కుమార్**

దేవరకొండ, ఏప్రిల్ 30(ప్రజా జ్యోతి ) :డిండి మండలం ఎర్రారం గ్రామానికి చెందిన మహ్మద్ బురాన్ గుండె పోటుతో మృతి చెందడం బాధాకరమని బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు,మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు.మంగళవారం డిండి మండలం ఎర్రారం గ్రామంలో బురాన్ పార్ధివదేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి సంతాపం వ్యక్తం చేశారు.బురాన్ మృతి బిఆర్ఎస్ పార్టీకి, కుటుంబానికి తీరనిలోటని అన్నారు.ఆయన వెంట ఎంపీపీ సలహాదారు మాధవరం జనార్దన్ రావు, మాజీ ఎంపీపీ రమావత్ వెంకట్రాం,మాజీ సర్పంచ్ జాకీర్,దర్శనం విష్ణు, నారమోని వెంకటయ్య, వడ్లకొండ జంగయ్య,షాబిన్, భషీర్, సురేష్,కరీం జానీ,జహంగీర్, హాజర్, అబ్దుల్ సమి, షాదా,తదితరులు పాల్గొన్నారు.

# యువతను మోసగించిన బిజెపిని ఓడించండి

**డివైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షుడు కోట రమేష్ పిలుపు**



మునగాల ఏప్రిల్ 30 (ప్రజాజ్యోతి): ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని 2014 సాధారణ ఎన్నికల సమయంలో బిజెపి పార్టీ,నరేంద్ర మోడీ దేశ యువతకు చేసిన వాగ్దానం అమలు చేయకుండా యువతను మోసగించిదని అలాంటి మతతత్వ పార్టీ బిజెపిని ఈ పార్లమెంట్ ఎన్నికల్లో ఓడించాలని భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య (డివైఎఫ్ఐ) రాష్ట్ర అధ్యక్షుడు కోట రమేష్ పిలుపునిచ్చారు.ఈ రోజు మునగాల మండలం నేలమర్రి గ్రామంలో జరిగిన డివైఎఫ్ఐ ముఖ్య కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతూ, గత పదేండ్లుగా బీజేపీనే కేంద్రంలో అధికారంలో ఉండి ఇచ్చిన మాట ప్రకారం ఉద్యోగాలు కల్పించాల్సిన బాధ్యత ఉన్న మోడీ ,బిజెపి మాట మార్చి నిరుద్యోగులకు తీవ్ర అన్యాయం చేశారని అన్నారు.మోడీ ఇస్తానన్న రెండు కోట్ల ఉద్యోగాలు ఎక్కడ? అని యువత ప్రశ్నిస్తే, పకోడీలు అమ్ముకోవడం కూడా ఉద్యోగం లాంటిదేనని, దేశ యువతను అవమానించేలా మాట్లాడారనీ తెలిపారు.బిజెపి పాలకులు ఉద్యోగాలు ఇవ్వకుండా యువతను మోసగించినందుకు ఈ ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పాలని యువతను కోరారు. ఇచ్చిన మాట ప్రకారం కొత్త ఉద్యోగాలు ఇవ్వకపోగా ఉన్న ఉద్యోగాలు ఊడగొట్టి, నిరుద్యోగ యువత నోట్లోమట్టి కొట్టింది ఎవరు మోడీ కాదా? అని ప్రశ్నించారు.పచ్చి అబద్ధాలు, మోసపూరిత మాటలే తప్ప ఉద్యోగాల జాడలేదనీ,మేక్ ఇన్ ఇండియా, స్కిల్ ఇండియా, స్టాటప్ ఇండియా అనే మోసపూరిత నినాదాలతో ప్రచార ఆర్భాటమే తప్పయువతకు జరిగిన ప్రయోజనం శూన్యమన్నారు. కొత్త ఉద్యోగాలు ఇవ్వకపోగా యువతను నట్టేటముంచింది.స్వాతంత్ర్య అనంతరం దేశంలో ఎన్నడూ లేని విధంగా, బిజెపి పదేండ్ల పాలనలో ప్రపంచ దేశాలతో పోలిస్తే భారత్ లోనే ఎక్కువ నిరుద్యోగం పెరిగిపోయిందని అన్నారు. బిజెపి 10 ఏళ్ల పాలనాకాలంలో విద్యా ఉపాధి ఉద్యోగ కల్పనకు చర్యలు చేపట్టకుండా నిరంతరం మత విద్వేషాలు భావోద్వేగాలు రెచ్చగొడుతూ రాజకీయ లబ్ధి కోసం ప్రయత్నించిందన్నారు.మరొక సారి ఎన్నికల్లో మత ఉద్రిక్తలు రెచ్చగొట్టి అధికారంలోకి రావాలని ప్రయత్నిస్తుందన్నారు. దేశ రక్షణ కొరకు రాజ్యాంగ ప్రజాస్వామ్య హక్కుల కొరకు బిజెపిని ఓడించాల్సిన అవసరం ఉందని యువతను ఉద్దేశించి అన్నారు అందుకనే యువత చైతన్యవంతంగా ఆలోచించి బిజెపిని ఓడించాల్సిన అవసరం ఉందని కోరారు. ఈ సమావేశంలో డివైఎఫ్ఐ జిల్లా నాయకులు బచ్చలకూర సురేందర్,బచ్చల కూర సికిందర్,సోమపంగు సూర్య తేజ,సాయితేజ,గోపి,సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## వృద్ధులు, దివ్యాంగుల కోసం హెూం పోలింగ్ ఏర్పాట్లు పూర్తి

**ఆర్డీఓ జి.శ్రీనివాసరావు**



మిర్యాలగూడ, ఏప్రిల్ 30, ( ప్రజా జ్యోతి ): మిర్యాలగూడ శాసనసభ నియోజకవర్గంలో 363 మంది 85సంవత్సరాల వృద్ధులు, దివ్యాంగుల హెూం పోలింగ్ కోసం 10 రూట్లలో పోలింగ్ అధికారులు వెళ్తారని మిర్యాలగూడ ఎఆర్ఓ, ఆర్డీఓ జి. శ్రీనివాస్ రావు, తహసీల్దార్ ఎన్. హరిబాబులు మంగళవారం విలేకరులకు తెలిపారు. సెక్టోరల్ ఆఫీసర్, రూట్ ఆఫీసర్, పిఓ, ఎపిఓ, పీపీఓ, పోలీస్ సిబ్బందితో మే 4, 5న ఓటర్ల ఇంటికి చేరుకొని బ్యాలట్ బాక్స్ లో ఓటు వేయించుకుంటారని తెలిపారు. మిర్యాలగూడ నియోజకవర్గంలో ఎన్నికల విధుల్లో పాల్గొనే అధికారులు, సిబ్బంది సుమారు 2,695మంది ఓటు హక్కు వినియోగించుకునేలా ఎన్నికల సామాగ్రీ పంపిణి, స్వీకరణ కేంద్రం (డిఆర్సి) లో బ్యాలట్ బాక్స్ ఏర్పాటు చేస్తున్నట్టు, అదేవిధంగా పోలీస్ అధికారులు, సిబ్బందికి రెవిన్యూ డివిజన్ కార్యాలయం లో బ్యాలట్ బాక్స్ ఏర్పాట్లు చేస్తున్నట్టు తెలిపారు. మే ఒకటిన పోలింగ్ కేంద్రాల్లో మౌలిక సదుపాయాలు, ఏర్పాట్ల గురించి మండలాల పంచాయతీ కార్యదర్శులు, మునిసిపల్ సిబ్బందికి స్థానిక ఎఆర్సి గార్డెన్స్ లో అవగాహన కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు తెలిపారు.

## ఉమ్మడి చెన్నారం గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ ఖాళీ!



కొండమల్లేపల్లి ఏప్రిల్ 30 ప్రజా జ్యోతి: కొండమల్లేపల్లి మండల పరిధిలోని చెన్నారం గ్రామ పంచాయతీ నుండి దేవరకొండ శాసనసభ్యులు నేనావత్ బాలు నాయక్ సమక్షంలో చెన్నారం గ్రామం నుండి బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు వెంకటేష్ మరియు గ్రామ పెద్దలు 25 కుటుంబాలు బీఆర్ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది.ఈ కార్యక్రమంలో నల్గొండ పార్లమెంట్ కోఆర్డినేటర్ సిరాజ్ ఖాన్,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఉట్కూరి వేమన్ రెడ్డి,చెన్నారం ఎంపీటీసీ జగన్ నాయక్, మాజీ ఎంపీటీసీ లాలూ నాయక్ ,మాజీ సర్పంచ్ లు , లలిత భీంసింగ్ నాయక్ , రాములు ,అనిత రాములు రతన్ లాల్,రాజు ,శీను ,బాల్ సింగ్ ,కృష్ణారెడ్డి, మోహన్ ,కబీర్ తదితరులు పాల్గొన్నారు.

## ‘పది’లో సత్తా చాటిన విద్యార్థులు

చింతలపాలెం ఏప్రిల్ 30 (ప్రజా జ్యోతి) :- పదో తరగతి ఫలితాల్లో చింతలపాలెం మండల విద్యార్థులు సత్తా చాటారు. మంగళవారం విడుదలైన ఫలితాల్లో ఆరుగురు విద్యార్థులు 10/10 జీపీఏ సాధించారు. చింతలపాలెం మండలం నుండి 309 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా, 297 మంది ఉత్తీర్ణతులయ్యారు. ఇందులో 142 మంది బాలురకు గాను 137 మంది ఉత్తీర్ణులు కాగా, 167 మంది బాలికలు పరీక్షలు రాయగా, 160 మంది బాలికలు ఉత్తీర్ణులయ్యారు. మండలం మొత్తం ఉత్తీర్ణత శాతం 96. 12% కాగా. ప్రభుత్వ పాఠశాలల్లో కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయంలో చదువుతున్న సాహితీ శ్రీ 9.7 జీపీఏ సాధించగా, ప్రైవేట్ పాఠశాలలో శ్రీమతి సీతా మెమోరియల్ స్కూల్ నుండి ముగ్గురు విద్యార్థులు, టి తేజస్విని, ఎమ్ తనుజ, ఎన్ ప్రాచి, శ్రీ విష్ణు విద్యా నికేతన్ హై స్కూల్ నుండి ముగ్గురు విద్యార్థులు వై ఫణీంద్ర కుమార్, ఆర్ అక్షర సాయి, ఎస్ ఉమాదేవి 10/10 జీపీఏ సాధించి సత్తా చాటారు. పది పరీక్షల్లో సత్తా చాటిన విద్యార్థులకు ఉపాధ్యాయులు, గ్రామస్తులు అభినందనలు తెలిపారు.

# చలివేంద్రం ఏర్పాటు చేసిన హెడ్ కానిస్టేబుల్ లక్ష్మయ్య



మునగాల ఏప్రిల్ 30 (ప్రజా జ్యోతి):- ముకుందాపురం గ్రామంలో దాసరాజు పెద్ద లక్ష్మయ్య నేషనల్ హైవే పక్కన మంగళవారం చలివేంద్రం ఏర్పాటు చేసి ప్రారంభించారు. నూతనకల్ మండలంలో హెడ్ కానిస్టేబుల్ గా విధులు నిర్వర్తిస్తూ సొంత గ్రామంలో ప్రజలు, ప్రయాణికులు దాహార్తి తీర్చడం కోసం సొంతంగా చలివెంద్రాన్ని ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ చిలుకూరు మండలం మాధవగూడెం, కొండాపురం, బేతవోలు గ్రామాల ప్రజలు ప్రాణికులు, ముకుందాపురం గ్రామస్తులు నేషనల్ హైవే వద్దకు వచ్చి హైదరాబాద్, వివిధ ప్రాంతాలకు ప్రయాణం చేస్తారని, హైవే పై వెళ్లే ప్రాణికులు త్రాగునీటీ ఇబ్బందులు కలగకుండా, ఉండేలా ఏర్పాటు చేశామన్నారు. గ్రామంలో ఎవరైనా అనారోగ్యంతో బాధపడే పెద ప్రజలకు అవసరాల నిమిత్తం ఆర్థిక సహాయం అందిస్తూ, దళిత కుటుంబంలో ఎవరైనా మృతి చెందినట్లయితే వారి కుటుంబాలకు 50 కేజీ ల బియ్యాని కూడా అందిస్తున్నారు. ఆయన సేవలకు గ్రామస్తులు పలువురు అభినందించారు.

# గడ్డిపల్లి కేవీకేలో స్వర్ణోత్సవ వేడుకలు

**చివరి రోజు ముగింపులో భాగంగా కాటన్ ష్ట్రేడర్ ప్రదర్శన**



గరిడేపల్లి ఏప్రిల్ 30(ప్రజా జ్యోతి): దేశంలో కృషి విజ్ఞాన కేంద్రాలు ఏర్పాటు చేసి 50 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా మంగళవారం సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండల పరిధిలోని గడ్డిపల్లి గ్రామంలో గల కృషి విజ్ఞాన కేంద్రంలో చివరి రోజు స్వర్ణోత్సవ వేడుకలు జరిపినట్లు కేవీకే ఇన్చార్జ్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ డి. నరేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా మాట్లాడుతూ రైతులందరూ సమగ్ర వ్యవసాయ విధానాలని పాటించాలని, తద్వారా రైతులకు ఎప్పుడు ఆదాయం రావడానికి ఆస్కారం ఉంటుందనారు. ఉద్యాన పంటలలో వచ్చిన కొత్త వంగడాలు,ప్రయోగాల గురించి మట్టి నమూనా పరీక్ష యొక్క ఉపయోగాల గురించి తెలియజేశారు. పంటలలో తీసుకోవలసిన సమగ్ర సస్య రక్షణ చర్యల గురించి వివరించిన అనంతరం ప్రత్తి కొయ్యాలను రైతులు కాల్చి వేయకుండా వాటిని ముక్కలుగా చేసి నేలకు సారం పెంచడానికి ఉపయోగించవలసిన కాటన్ ష్ట్రేడర్ అనే పరికరం ప్రదర్శన ప్రదర్శించారు.ఈ క్రమంలో కేవీకే శాస్త్రవేత్తలు, ఆఫీసు సిబ్బంది, 106 మంది రైతులు పాల్గొన్నారు.




## నెరవేరని హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్‌కు

# పార్లమెంట్ ఎన్నికల్లో బుద్ధి చెప్పాలి

**కటికం సత్తయ్య గౌడ్.**



మునగాల ఏప్రిల్ 30 (ప్రజా జ్యోతి):- గత అసెంబ్లీ ఎన్నికల్లో తెలంగాణ ప్రజలకు అమలు కాని ఆరు గ్యారెంటీ హామీలను ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ వంద రోజుల్లో ఆరు గ్యారెంటీలను అమలు చేస్తామని చెప్పి ప్రజలను నమ్మించి అధికారం చేపట్టి తెలంగాణ ప్రజలను నయవంచన చేసిన ఈ కాంగ్రెస్ పార్టీకి ఈ పార్లమెంట్ ఎన్నికల్లో తెలంగాణ ప్రజలు బుద్ధి చెప్పాలని బిఆర్ఎస్ పార్టీ పార్లమెంటు ఎన్నికల పరిశీలకులు కటికం సత్తయ్య గౌడ్ ప్రజలను కోరారు, మంగళవారం బిఆర్ఎస్ మండల పార్టీ కార్యాలయంలో మండల ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఆచరణ సాధ్యం కానీ హామీలు ఇచ్చి 100 రోజుల్లో అమలు చేస్తామని ప్రజలను మభ్యపెట్టి నయవంచన చేసి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ నేటికి ఏ ఒక్క గ్యారెంటీ పథకం అమలు చేయకుండా ప్రజలను మోసం చేసిందని అన్నారు, తెలంగాణలో కెసిఆర్ నాయకత్వంలో గత పదేళ్ల కాలంలో రాష్ట్రంలో రైతులు అన్ని వర్గాల ప్రజలకు అన్ని సంక్షేమ పథకాలు పూర్తి స్థాయిలో అంది మంచి పరిపాలన అందిందని అన్నారు,నేటికీ రైతులకు రైతుబంధు, కరెంటు, మంచినీళ్లు అందక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని సాగర్ ఎడమ కాల్వ ద్వారా నీళ్లు పోతున్న ఈ నల్లగొండ పార్లమెంటు పరిధిలో ఉన్న ఇద్దరు మంత్రులు ఈ జిల్లా వాసులకు తాగునీరు అందించలేని అసమర్ధ మంత్రులు ఈ పార్లమెంట్ ఎన్నికల్లో ఏ ముఖం పెట్టుకొని ప్రజలను ఓట్లు అడుగుతున్నారు అని అన్నారు, కెసిఆర్ దిగిపోగానే తెలంగాణ ఈ మూడు నెలల్లో మళ్లీ 15 ఏళ్ల వెనక్కి వెళ్లిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు, ప్రజలు మంచినీళ్లకు కరెంటుకు రోడ్లు ఎక్కె పరిస్థితులు వచ్చాయని, కెసిఆర్ అధికారంలో ఉండగా ఏ ఒక్క ఆడబిడ్డ మంచి నీటి కొరకు బిందెలు తీసుకుని రోడ్డు ఎక్కిన సందర్భం ఈ పదేళ్లలో ఎక్కడ లేదని అన్నారు,కానీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి మూడు నెలలు కాకముందే జనాలు మంచినీటికి అవస్థలు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు ఇప్పటికైనా తెలంగాణ ప్రజలు కాంగ్రెస్ పార్టీ మోసాన్ని గ్రహించి ఎన్నికల్లో తెలంగాణకు శ్రీరామరక్ష అయిన బిఆర్ఎస్ పార్టీని ఈ ఎన్నికల్లో గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు, ఆరు గ్యారంటీలను అమలు చేయాలని కాంగ్రెస్ పార్టీని అడుగుతుంటే బూతులతో సమాధానాలు దేవుళ్లపై ప్రమాణాలు తప్ప ఈ తెలంగాణ ప్రజలకు కాంగ్రెస్ పార్టీ చేసింది శూన్యమని అన్నారు, అదేవిధంగా మే 4వ తారీఖున కోదాడలో రోడ్డు షో కార్యక్రమానికి బిఆర్ఎస్ కార్యకర్తలు నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు,ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు సుంకరి అజయ్ కుమార్ బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు తొగరు రమేష్,,సొసైటీ చైర్మన్లు కందిబండ సత్యనారాయణ, తొగరు సీతారాములు, మండల కార్యదర్శి ఎలక వెంకటరెడ్డి, కోలా ఉపేందర్ రావు,ఉడుం కృష్ణ ,నాగిరెడ్డి,ఎల్ పి రామయ్య,గన్నా నరసింహారావు, బుషి వెంకన్న, ప్రతాపరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా పల్లె రవికుమార్ గౌడ్?

**కెసిఆర్ పరిశీలనలో మునుగోడు బీసీ బిడ్డ**

**నాడు ఉద్యమకారులను పక్కన పెట్టిన కేసీఆర్**

**నేడు ఉద్యమకారులే దిక్కని మేల్కొన్నారు**



సంస్థాన్ నారాయణపురం, ఏప్రిల్ 30, (ప్రజాజ్యోతి) : తెలంగాణ జర్నలిస్టుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షుడు, ఉద్యమ నేత, రాష్ట్ర కల్లుగీత కార్పొరేషన్ మాజీ చైర్మన్ పల్లె రవికుమార్ గౌడ్ బిఆర్ఎస్ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా నిలవనున్నట్లుగా తెలుస్తుంది. బిఆర్ఎస్ అధినేత మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, మాజీ మంత్రులు కేటీఆర్, జగదీశ్ రెడ్డిలు పల్లె రవికుమార్ గౌడ్ పేరును పరిశీలిస్తున్నట్లుగా తెలుస్తుంది. నల్లగొండ ఖమ్మం వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ గా ఎన్నికైన పల్లా రాజేశ్వర్ రెడ్డి అసెంబ్లీ ఎన్నికల్లో జనగాం ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. దీనితో ఇటీవల తన ఎమ్మెల్సీ పదవికి పల్లా రాజేశ్వర్ రెడ్డి రాజీనామా చేశారు. ఈ పదవికి అభ్యర్థిగా మునుగోడు నియోజకవర్గానికి చెందిన ఉద్యమ నాయకుడు పల్లె రవికుమార్ గౌడ్ పేరును పరిశీలిస్తున్నట్లు తెలుస్తుంది. గత నాలుగు నెలల క్రితం జరిగిన ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్రంలో ఓటమిపాలు కావడం, పలువురు మాజీ ఎమ్మెల్యేలు, మంత్రులు, ప్రస్తుత ఎమ్మెల్యేలు, ఎంపీలు తమ రాజకీయ భవిష్యత్తు కోసం కాంగ్రెస్, బిజెపి పార్టీలలో చేరిపోతున్నారు. తెలంగాణ రాష్ట్రం కోసం ఉద్యమాలు చేసిన వారిని పక్కన పెట్టి ఇతర పార్టీల నుంచి వచ్చిన వారికి కెసిఆర్ అప్పట్లో పెద్దపీట వేశారు. వారంతా పదవులు అనుభవించి ఇటీవల జరిగిన రాజకీయ పరిణామాలలో బిఆర్ఎస్ ను వదిలి ఇతర పార్టీలో చేరిపోతుండడంతో అధిష్టానం అయోమయంలో పడిపోయింది. కార్యకర్తలు, ప్రజల సైతం ఉద్యమకారులను కాదని కెసిఆర్ ఇతర పార్టీల నుంచి వచ్చిన వారిని అందలం ఎక్కించడం వల్ల బిఆర్ఎస్ పార్టీకి ఈ దుస్థితి ఏర్పడినట్లుగా భావిస్తున్నారు. గతంలో జరిగిన తప్పును మళ్లీ చేయకూడదని పలువురు నాయకులు కేసీఆర్ కు సూచిస్తున్నట్లుగా తెలుస్తుంది. అందులో భాగంగానే పల్లె రవికుమార్ గౌడ్ తో పాటు మరో ఇద్దరు ముగ్గురి పేర్లను పరిశీలిస్తున్నట్టుగా తెలుస్తుంది. అందులో గత 24 ఏళ్లుగా తెలంగాణ ఉద్యమంలో వెంట నడిచిన పల్లె రవికుమార్ గౌడ్ ను అభ్యర్థిగా నిలపాలని యోచిస్తున్నట్లుగా పార్టీ వర్గాల ద్వారా తెలుస్తుంది.

**మునుగోడు టికెట్ ఆశించిన పల్లె రవికుమార్ గౌడ్**

మునుగోడు నియోజకవర్గం చండూరు మండలం బోడంగిపర్తి గ్రామానికి చెందిన పల్లె రవికుమార్ గౌడ్ తెలంగాణలోని జర్నలిస్టులను ఏకం చేసి సంఘంగా ఏర్పాటు చేశారు. తెలంగాణ ఉద్యమంలో జర్నలిస్టులను మమేకం చేశారు. తెలంగాణ ఉద్యమ నాయకుడిగా రాష్ట్రంలో సుపరిచితమైన వ్యక్తిగా పల్లె రవికుమార్ గౌడ్ మారిపోయారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన వెంటనే జరిగిన 2014 ఎన్నికల్లో ఎమ్మెల్యే టికెట్ ను ఆశించారు. అప్పట్లో కెసిఆర్ సంస్థాన్ నారాయణపురం మండలానికి చెందిన కూసుకుంట ప్రభాకర్ రెడ్డికి కేటాయించారు. బిసి గౌడ సామాజిక వర్గానికి చెందిన పల్లె రవికుమార్ గౌడ్ 2018 లోను టికెట్ ఆశించారు. కానీ మళ్ళీ నిరాశే ఎదురైంది. అదే సమయంలో కాంగ్రెస్ లో చేరారు. తన సతీమణి పల్లె కళ్యాణి చండూరు ఎంపీపీగా గెలిపించుకున్నారు. 2023 లో జరిగిన మునుగోడు ఉప ఎన్నికల్లో కెసిఆర్ కేటీఆర్ సమక్షంలో పల్లె రవికుమార్ గౌడ్ బిఆర్ఎస్ లో చేరారు. ఆ సమయంలోనే రాజకీయ భవిష్యత్తుపై పల్లె రవికుమార్ గౌడ్ కు పూర్తి భరోసాని ఇచ్చారు. ఉప ఎన్నికల్లో మునుగోడు నుంచి టిఆర్ఎస్ ఎమ్మెల్యేగా కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి గెలుపులో పల్లె రవికుమార్ గౌడ్ కీలక పాత్ర పోషించారు. దీనితో రాష్ట్ర కల్లు గీతా కార్పొరేషన్ చైర్మన్ గా కెసిఆర్ నియామకం చేశారు. కానీ ఇటీవల జరిగిన సాధన ఎన్నికల్లో పార్టీ ఓటమి పాలు కావడంతో ఆ పదవిలో 10 నెలల పాటు కొనసాగారు. టిఆర్ఎస్ ఓటమి అనంతరం పార్టీలో జరుగుతున్న మార్పులతో కేసీఆర్ మళ్ళీ తన దృష్టిని ఉద్యమకారుల వైపు మళ్ళించినట్లుగా తెలుస్తుంది. అందులో భాగంగానే నల్లగొండ ఖమ్మం వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా ఉద్యమకారులకే ఇవ్వాలని నిర్ణయించినట్లుగా తెలుస్తుంది. మునుగోడు బిసి బిడ్డ పల్లె రవికుమార్ గౌడ్ కు ఎమ్మెల్సీ అభ్యర్థిగా అవకాశం ఇవ్వాలని ఈ ప్రాంత పట్టభద్రులు పలువురు కెసిఆర్ ను కోరుతున్నారు.

# అంకితభావంతో పనిచేసే ప్రజల్లో మంచి గుర్తింపు

నాగారం ఏప్రిల్ 30 ప్రజా జ్యోతి: అంకితభావంతో పనిచేస్తే ప్రజల్లో మంచి గుర్తింపు లభిస్తుందని ఎంపీడీవో గాలి శోభారాణి అన్నారు. నాగారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవోగా పదవి విరమణ పొందిన సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో మాట్లాడుతూ ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా అధికారులు ప్రజలకు మంచి పనులు చేస్తే గుర్తుంటుందన్నారు. ఈ సందర్భంగా కార్యాలయ సిబ్బంది పంచాయతీ కార్యదర్శులు ఘనంగా శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ ఎంపీడీవో ధారా శ్రీనివాస్, ఏపీ రవికుమార్, మిషన్ భగీరథ ఏఈ చందన, ఏపీఎం శోభారాణి, పంచాయతీ కార్యదర్శులు కార్యాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు



# వృద్ధాప్యాన్ని సంతోషంగా గడపాలి

## పెన్షనర్స్ భవన్ లో సామూహిక జన్మదిన వేడుకలు



కో దాడ టౌన్ ఏప్రిల్ 30( ప్రజా జ్యోతి): విశ్రాంత ఉద్యోగులు సమస్యలకు దూరంగా ఉంటూ వృద్ధాప్యాన్ని సంతోషంగా గడపాలనిహౌఆ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు రావెళ్ల. సీతారామయ్య అన్నారు.హౌమంగళవారం కోదాడ పట్టణంలోని స్థానిక పెన్షనర్స్ భవన్ లో ఏప్రిల్ నెలలో జరుపుకునేహౌవిశ్రాంత ఉద్యోగులహౌపుట్టినరోజు వేడుకలను కోదాడ యూనిట్ అధ్యక్షులు వేనేపల్లి.శ్రీనివాసరావు అధ్యక్షతన సామూహికంగా కేక్ కట్ చేసి ఘనంగా జరిపారు. ఈ సందర్భంగా రావేళ్ల.సీతారామయ్య మాట్లాడుతూ ఆనందంగా, సంతోషంగా ఉంటేనే ఆరోగ్యానికి మంచిదని అన్నారు.హౌ ప్రేమ, ఆప్యాయత,అనురాగాలు కోరవడిన ఈ రోజుల్లో వృద్ధాప్యంలో సంతోషంగా గడిపేందుకు ఇటువంటి సామూహిక పుట్టినరోజు వేడుకలు ఎంతగానో ఉపయోగపడతాయి అన్నారు.అనంతరం నేడు పుట్టినరోజు జరుపుకుంటున్న వారిని శాలువా, మెమొంటో తో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు వేనేపల్లి. శ్రీనివాసరావు,అసోసియేట్ అధ్యక్షులు మల్లెంపల్లి.వెంకటేశ్వరరావు, పొట్ట. జగన్మోహన్,హనుమా రెడ్డి, అమృత రెడ్డి, విద్యాసాగర్, చిగురుపాటి. వరప్రసాద్ రావు , భ్రమరాంబ,శోభ, పందిరి.రఘువరప్రసాద్, గడ్డం. నరసయ్య, బిక్షం తదితరులు పాల్గొన్నారు....



# పదిలో ఉత్తీర్ణత పొందిన విద్యార్థులకు శుభాభినందనలు

## జిల్లా కలెక్టర్ ఎస్.వెంకట్రావు.



సూర్యాపేట కలెక్టరేట్,ఏప్రిల్ 30(ప్రజాజ్యోతి):సూర్యాపేట జిల్లాలో పదో తరగతి పరీక్షలలో ప్రభుత్వ పాఠశాలలో విజయ పరంపర కొనసాగించారని జిల్లా కలెక్టర్ ఎస్.వెంకట్రావు అన్నారు.జిల్లాలో అన్ని పాఠశాలలు,వసతి గృహాల్లో ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు మెరుగైన వసతులు కల్పించామని,విద్యార్థులకు నాణ్యమైన విద్యానందించామని ఆదిశగా జిల్లా విద్యాశాఖ అధికారి,మండల విద్యా శాఖ అధికారులు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయిలు, తహాశీల్దార్లు,ఎంపీడీఓ లు,మున్సిపల్ కమిషనర్లు,మండల టీమ్స్ లకు పది పలితాలకై తమ వంతు కృషి చేసారని రాష్ట్రంలో 96.91 శాతంతో రాష్ట్రంలో 6వ ర్యాంక్ సాధించామని ఈ సందర్భంగా హృదయ పూర్వకంగా అభినందించారు. జిల్లాలో 11910 మంది విద్యార్థులకు గాను 11542 మంది ఉత్తీర్ణులు అయ్యారనిఅలాగే 354 మందికి 10 /10 జి.పి.ఏ వచ్చాయని అన్నారు.ఫెయిల్ అయిన విద్యార్థులు అధైర్య పడకుండా సప్లమెంటరీ పరీక్షలు రాసి ఉత్తీర్ణత పొందాలని ఓటమి తొలి విజయానికి నాంది అని తెలిపారు.జిల్లాలో మైనార్టీ అలాగే రెసిడెన్షియల్ పాఠశాలలో నూటికి నూరుశాతం ఉత్తీర్ణత పొందారని తెలిపారు.రాష్ట్ర స్థాయిలో 6వ ర్యాంక్ రావడంతో రాష్ట్ర స్థాయి విద్యా శాఖ అధికారులు జిల్లా కలెక్టర్ ఎస్.వెంకట్రావు కి ఈ సందర్భంగా అభినందనలు తెలిపారు.సూర్యాపేట జిల్లాలో రాష్ట్రస్థాయిలో నిలిపినందుకు జిల్లా విద్యాధికారి అశోక్ కుమార్ ను ప్రధానోపాధ్యాయులను కలెక్టర్ ఈ సందర్భంగా అభినందించారు ప్రభుత్వ పాఠశాలలో చదువుతూ 10/10 తెచ్చుకున్న గండూరి జానకమ్మ మెమోరియల్ విద్యార్థినికే హారికను కలెక్టర్ తన క్యాంపు కార్యాలయం నందు ఉపాధ్యాయులతో పాటుగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో డీఈవో అశోక్ కుమార్ డిటిడిఓ శంకర్ గండూరి జానకమ్మ మెమోరియల్ స్కూల్ హెచ్ఎం రమణారెడ్డి విద్యార్థిని తండ్రి కె శ్రీనివాస్ ప్రధానోపాధ్యాయులు సిబ్బంది పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి సమక్షంలో

# కాంగ్రెస్‌లో చేరిన వరకాంతం జంగారెడ్డి

చౌటుప్పల్ ఏప్రిల్ 30( ప్రజా జ్యోతి ) చౌటుప్పల్ మండలం దేవలమ్మ నాగారం గ్రామానికి చెందిన బీజేపీ నాయకుడు వరకాంతం జంగారెడ్డి సుమారు 100 మంది కార్యకర్తల తో కలిసి మంగళవారం మునుగోడు క్యాంప్ కార్యాలయం లో ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీ లో చేరారు. వారికి ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కండువాలు కప్పి కాంగ్రెస్ పార్టీ లోకి ఆహ్వానించారు.పార్టీ లో చేరిన వారిలో పన్నాల రాజు రెడ్డి, అత్తపురం వెంకట్ రెడ్డి, జంగం శ్రీనివాస్ రెడ్డి, సూర్కంటి మోహన్ రెడ్డి, ఉదరి రమేష్,సూర్కంటి





రవీందర్ రెడ్డి పలువురు నాయకులు ఉన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజ్ గోపాల్ రెడ్డి మాట్లాడుతూ జంగారెడ్డి రాకతో కాంగ్రెస్ పార్టీ కి మరింత బలం చేకూరుతుందన్నారు. అన్ని వర్గాల ప్రజల అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని పేర్కొన్నారు. ప్రతి కాంగ్రెస్ కార్యకర్త ఒక సైనికుడిలా ఇంటింట ప్రచారం చేస్తూ, సంక్షేమ పథకాలను ప్రజలకు సూచించారు. ఎంపీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి గెలుపు కోసం ప్రతి కాంగ్రెస్ పార్టీ కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో జడ్పీటీసీ చిలుకూరి ప్రభాకర్ రెడ్డి, ఆకుల ఇంద్రసేన రెడ్డి, బోయ దేవేందర్,సూర్వి నరసింహ,పబ్బు రాజు గౌడ్, సురుగు శ్రీనివాస గౌడ్, బొమ్మ మైసయ్య, దేవలమ్మ నాగారం గ్రామ శాఖ అధ్యక్షుడు జక్క సుధాకర్ రెడ్డి, కొలను శ్రీనివాస్ రెడ్డి, రామాలయ చైర్మన్ దాచేపల్లి మనోహర్ గుప్తా,సురుగు మల్లేష్, రసాల జంగయ్య, కొండ గణేష్, ఆదిమూలం శ్రీనివాస్,పందుల నగేష్, జక్క యాదిరెడ్డి, గట్టు సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

# పదవ తరగతి ఫలితాలలో 91.40% సాధించిన గరిడేపల్లి

గరిడేపల్లి ఏప్రిల్ 30(ప్రజా జ్యోతి): తెలంగాణ రాష్ట్రం మంగళవారం ప్రకటించిన పదవ తరగతి ఫలితాలలో గరిడేపల్లి మండలంలోని 11 పాఠశాలలకు చెందిన 235 విద్యార్థులకు గాను 215 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించి మండలం 91.40%శాతంగా నిలిచింది. గానుగుబండ,వెలిదండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల కు చెందిన షేక్ జాన్ బీ, సిహెచ్ మానస, ఆదర్శ పాఠశాలకు చెందిన హేమంత్ రెడ్డి, మనోజ్ లు 8.8 జిపిఏ సాధించారు. కాగా మండలంలో సెయింట్ జోసెఫ్ ఇంగ్లీష్ మీడియం పాఠశాల, గరిడేపల్లి, గానుగుబండ గ్రామాల్లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు 100% ఫలితాలు సాధించాయి.

# సత్తా చాటిన కొండ మల్లేపల్లి ప్రభుత్వ,గురుకుల పాఠశాలల విద్యార్థులు

కొండ మల్లేపల్లి ఏప్రిల్ 30 ప్రజా జ్యోతి: మంగళవారం రోజు వెలువడిన పదో తరగతి వార్షిక పరీక్షల ఫలితాలలో కొండమల్లేపల్లి మండల ప్రభుత్వ, గురుకుల పాఠశాలల విద్యార్థులు అత్యుత్తమ ప్రదర్శన కనబరిచారు. కొండమల్లేపల్లి మండల పరిధిలోని కోల్ ముంతల్ పహాడ్ బీసీ గురుకుల పాఠశాలలోనీ విద్యార్థులు 100% ఉత్తీర్ణత సాధించారు. ఎన్. సాయి కిరణ్ విద్యార్థికి 10 జిపిఏ ,తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో 100% ఉత్తీర్ణత సాధించారు.%ూ%.రిషిత విద్యార్థి 10 జి. పి. ఏ సాధించింది. జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాలలో బి . పవన్ 9.8, ఎస్టి గురుకుల పాఠశాలలో కే ధనలక్ష్మి 9.7, బిసి గురుకుల గర్ల్స్ లో 100% ఉత్తీర్ణత సాధించారు,వి. దివ్య 10 జిపిఏ సాధించింది,కేజీబీవీ లో లక్ష్మి ప్రసన్న, జస్విత విద్యార్థినిలు 8.8 జిపిఏ సాధించారు.

# కలుకోవ గ్రామంలో కార్డెన్ అండ్ సెర్చ్

మునగాల ఏప్రిల్ 30 (ప్రజా జ్యోతి): మునగాల మండలం కలుకోవ గ్రామంలో రాబోయే పార్లమెంట్ ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని సూర్యాపేట జిల్లా ఎస్పీ , కోదాడ డిఎస్పి సూచనలతో మునగాల సిఐ ఆధ్వర్యంలో కార్డెన్ అండ్ సెర్చ్ నిర్వహించారు. ఇందులో భాగంగా ఎలాంటి పత్రాలు లేని 21 ద్విచక్ర వాహనాలు, రెండు ఆటోలు స్వాధీనం చేసుకోవడం జరిగింది. ఇట్టి ఆపరేషన్ లో ముగ్గురు ఎస్సైలు, 15 మంది పోలీస్ కానిస్టేబుల్ ఆరుగురు హెూంగార్డులు పదిమంది కేంద్ర బలగాలు పాల్గొన్నారు.

